ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం





వార్త

ఆదివారం 16, మార్చి 2025 16 పేజీలు




2వ పేజీలో...

## తీగల వంతెన బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



# ఫుడ్ సేఫ్టీ అధికారుల.. కాసుల.. వేట!

పుట్టగొడుగుల్లా రెస్టారెంట్లు,షెడ్ల దుకాణాలు

కల్తీలతో బెంబేలెత్తిపోతున్న జనం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఆహార పదార్ధాల్లో కల్తి, తినుబండారాల్లో కల్తి, నిత్యవసర సరుకుల్లో కల్తి, ఈ కల్తీల వల్ల వివిధ రకాల వ్యాదులతో ప్రజానీకం రోగాల భారీన పడుతున్నారు. ఆహార పదార్ధాలలో కల్తీని నిరోదించాల్సిన ఫుడ్ సెఫ్టీ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతుండటంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వీరాజిల్తుతుంది. హైద్రాబాద్ నుంచి అప్పడప్పడు వచ్చే టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులను నియంత్రిస్తే తప్ప ఫుడ్ సెప్టి అధికారులు జిల్లాలో ప్రత్యేకించి ఎక్కడ కల్తిలను నిరోదించే చర్యలకు పాల్పడటం లేదు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద హోటళ్ల 66 ఉండగా, చిన్న హోటళ్ల 1200 వరకు ఉన్నాయి. అలాగే స్వీట్ దుకాణాలు 200కు పైగా ఉన్నాయి.ఇవి కాక వివిద రకాల పాస్ట్‌పుడ్ సెంటర్లు, చిన్న చితక హోటళ్ల కలిపి 500 వరకు పైగా ఉన్నట్లు పుడ్ సెప్టి అధికారుల అంచనా ప్రకారం తెలుస్తోంది. 700కు పైగా కిరాణాదుకాణాలు పెద్దవి ఉండగా, చిన్నవి 2000కు మించి ఉన్నాయి. హోటళ్లలోని తినుబండారాలు,స్వీట్ దుకాణాల్లో అమ్మె స్వీట్లు, కిరాణా దుకాణాల్లోని నిత్యవసర సరుకులు నాసిరకంతో విక్రయిస్తున్నారు. ప్రధానంగా నిత్యవసర వస్తువులైన కారంలో రప్పంపొడి, దొడ్డు బియ్యాన్ని మిల్లుల్లో రిసైక్లింగ్ చేసి 2వ పేజీలో...

- హోలీనాడూ సెలవు లేదు
- ఒంటిపూట బడి ఊసేలేదు
- ఎంఈఓ కి ఈ సంగతే తెలియదట
- అప్పులు వసూలు చేసి పెట్టేందుకు పంతుళ్లపై వత్తిడి
- ఈయన తరపున కోర్టుల్లో బినామీలుగా నలిగిపోవాలి
- ఓ యజమాని హద్దుమీరిన వడ్డీవ్యాపారం
- అదుపు తప్పిన విద్యావ్యవస్థ

వీళ్ళకి సర్కారంటే లెక్కేలేదు




2వ పేజీలో..

# ప్రయివేట్ పాఠశాలల.. ప్రత్యేక రాజ్యం

అశ్వారావుపేటలో ఉత్తర్వుల ధిక్కరణ

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి ప్రభుత్వ ఆదేశాలంటే లెక్కేలేదు. ఇక్కడ వీళ్ళదో సమాంతర సామ్రాజ్యం. మొన్న హోలీనాడు శెలవు ప్రకటిస్తే కొందరు ఖాతర్ చేయలేదు. ఇంచక్కా బడినడిపేశారు. 15 వ తేదీ నుంచీ ఒంటిపూట జీఓ ఇస్తే మాకు దాంతోపనిలేదన్నట్లుగా వ్యవహరించారు. మండల విద్యాశాఖాధికారిని దీనిపై ప్రశ్నిస్తే అసలీ విషయాలే ఆయనకు తెలియవన్నారు. అనుక్షణ పర్యవేక్షణ చేయాల్సి న అధికారులే ఇలా నిమ్మకు నీరెత్తినట్లుంటే.,మరి ఆ యాజమాన్యాలు వాళ్ళకు నచ్చినట్లుగానే నడుచుకుంటారు. ఎందుకిలా అని ఎవరినైనా అడిగితే కమ్మటి సాకులు చెబుతారు. ప్రభుత్వం హఠాత్తుగా హాఫ్‌డే ఉత్తర్వులిచ్చిందని, అందువల్ల పిల్లలకు టైంటేబుల్ సమకూర్చే సమయం లేకపోవడంతో, శనివారం నాడు ఆ ఆదేశాలను అమలు చేయలేకపోయామని చిలకపలుకులు పలుకుతున్నారు.



# కాలం చెల్లిన సిద్ధాంతాలను హింసా మార్గాన్ని వీడండి

- జన జీవన స్రవంతిలో కలవాలి..
- 64 మంది మావోయిస్టులు సరెండర్
- ప్రశాంతం గడిపేందుకు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తాం ..
- జిల్లా ఎస్పీ, పోలీసులకు ప్రత్యేక అభినందనలు...
- విలేకరుల సమావేశంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి

**కొత్తగూడెం క్రైమ్ మార్చి 15, (ప్రభాతవార్త):** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో ఉన్న వారంతా కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మల్టీ జోన్ 1 ఐ.జి.పి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హేమచంద్రాపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 64 మంది మావోయిస్టులు సరెండర్ మేళాకు మల్టీ జోన్ 1 ఐ.జి.పి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్, సీఆర్పీఎఫ్ అధికారులురితేష్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్టీ జోన్ ఐ జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఈరోజు పోలీసులకు సిఆర్పిఎఫ్ అధికారులకు ఓ మంచి రోజు అని అన్నారు. మావోయిస్టు పార్టీని, సిద్ధాంతాలను వీడి చతిస్గఢ్ బీజాపూర్ జిల్లాకు చెందిన 64 మంది మావోయిస్టులు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎదుట 2లో..

# ఫుడ్‌సేఫ్టీ అధికారుల కాసుల వేట

**(మొదటి పేజీ తరువాయి..)**

సన్నబియ్యం పేరుతో విక్రయిస్తున్నారు. వాటితో పాటు తక్కువ ప్యాట్ ఉండే పెరుగును విక్రయించడం, స్వీట్లలో పది కిలోల పిండికి ఒక గ్రాము రంగు మాత్రమే కలపాల్సి ఉండగా వినియోగదారులు ఆకర్షించడం కోసం ఆ పిండిలో 100శాతం రంగులు కలవడం చేస్తున్నారు. నిత్యం వాడే వంట నూనెల్లోను, కొబ్బరి నూనెలోను కల్తి జరుగుతుండటం,పప్పు దినుసుల్లో సైతం కల్తితో పాటు నాసిరకాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో జిల్లాలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో రోజుల తరబడి నిల్వ ఉంచిన చికెన్, మాంసం,చేపలు వంటి పదార్థాలను నిల్వ ఉంచడంతో పాటు కుళ్లి పోయిన ఆహార పదార్థాలు విక్రయించడంతో వాటిని వినియోగ దారులు తిని రోగ పీడితులవుతున్నారు. అలాగే వంటల్లో వాడే అల్లం పెస్టు,మసాలా పౌడర్లు, నూడిల్స్,చిప్స్ వంటివి ఎక్కడిక్కడ నాసిరకం వస్తువులతో తయారుచేసి జేబులు నింపుకుంటున్నారు. వివిధ రకాల పచ్చళ్ల వాటికి తయారికి వాడే దినుసుల్లో సైతం కల్తి చేసి డబ్బు దండుకుంటున్నారు. దీంతో ప్రజానీకం బేకరిలు, స్వీట్ షాపుల్లో ఏమి తింటే ఏమవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎక్కడ ఏమి కల్తి జరిగిందో తెలియక వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. హోటళ్లలో చాలా చోట్ల నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నాసిరకం, కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్న దీన్ని అరికట్టాల్సిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం గమనార్హం. ఇదే అదునుగా భావించి కల్తీ రాయుళ్లు ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు,కొత్తగూడెం,భద్రాచలం, అలాగే మణుగూరు,ఇల్లందు,సత్తుపల్లి,మధిర, వైరా తదితర ప్రాంతాల్లో, స్థానిక ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ వస్తువులు కొనుగోళ్ల కోసం వచ్చి క్రయం పొందే వినియోగదారులను కల్తీరాయుళ్లు దోచుకుంటున్నారు. ఎలాంటి అనుమతి తీసుకోకుండా నాసిరకం ఆహార పదార్థాలు తయారు చేసే సంస్థలు పుట్ట గొడుగుల్లా వీధికొకటి వెలిశాయి. ఎలాంటి అనుమతి తీసుకోకుండా నాసిరకం ముడి సరుకును వినియోగించి ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. అప్పుడప్పుడు హైద్రాబాద్ నుంచి వచ్చే టాస్క్‌ఫోర్స్ బృందాలు తనిఖీలు చేపట్టినప్పుడు మాత్రమే ఈ వ్యవహారం బయట పడుతోంది. స్థానికంగా ఉండే ఫుడ్‌సేఫ్టీ అధికారులు మాత్రం తనకేమి పట్టనట్లుగా వ్యవహరించడం గమనార్హం.

**- నిబంధనలు బేఖాతరు -**

కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను విక్రయించే వారిపై నామమాత్రపు కేసులు పెట్టడంతో ఆ సంస్థల యజమానులు అపరాధ రుసుము చెల్లించి శిక్షల నుంచి తప్పించుకుంటున్నారు. కనీస ప్రమాణాలు కూడా పాటించకుండా మాంసహారాన్ని నిల్వ చేసి వాటికే రంగులు అద్ది మళ్లీ అదే నూనెలో వేయించి విక్రయిస్తున్నారు.వీటితో పాటు చాలా చోట్ల రోగాల భారీన పడిన జంతువులు, కోళ్ల మాంసాన్ని సైతం విక్రయించడం పరిపాటైపోయింది. నెలల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు ఉంచడం, వంటశాలల్లో అపరిశుభ్రత కనిపించడం, అప్పుడప్పుడు కొన్ని కేంద్రాల్లో చనిపోయిన బొద్దింకలు, పురుగులు దర్శనమిస్తున్నాయి. రెస్టారెంట్లు, తినుబండారాల దుకాణాలు, నిత్యావసర సరుకులు విక్రయించే కేంద్రాల్లో కేంద్రాన్ని నడపాలంటే వాటికి లైసెన్సు అవసరం లైసెన్సు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్నప్పటికి ఫుడ్‌సేఫ్టి అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యవసర సరుకులు, పాల ఉత్పత్తుల నియంత్రణ, ఆహార పదార్థాలు కల్తి చేయడం, నాసిరకం పదార్థాలు అమ్మడం నేరమని ఆహార భద్రత చట్టం చెబుతున్నప్పటికి ఆహార కల్తి నిరోధక చట్టాన్ని అమలు చేయడంతో ఆశాఖ అధికారులు వైఫల్యం చెందారు. ఆహారం, పానియాలు, సరుకులు, వస్తువులను కల్తీలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు మోపడం వల్ల 6నెలలు జైలు శిక్షతో పాటు 25వేల రూపాయల జరిమానా కూడా విధించే అవకాశం ఉంది. ఆహార పదార్థాల కల్తిని నిరోధించేందుకు టాస్క్‌ఫోర్స్‌లతో పాటు మొబైల్, టెస్టింగ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేస్తామని కలెక్టరేట్‌లో ప్రత్యేక అధికారులను నియమిస్తామని ప్రభుత్వం పేర్కొన్నప్పటికి అమలు చేయకపోవడం వల్ల జిల్లాలో కల్తీ వ్యాపారం జోరుగా కొనసాగుతోంది.

**దాడులు చేస్తున్నాం - ఫుడ్ సెప్టీ అధికారి కిరణ్‌కుమార్**

కల్తీ,నాసిరకం,పాడైపోయిన ఆహారపదార్థాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఫుడ్ సెప్టి అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండి కల్తీ జరిగినట్లు అనుమానం వస్తే తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. సిబ్బంది కొరత వల్ల విస్తృతంగా బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించలేకపోతున్నామని ఆయన వివరించారు. జిల్లాలో ఇప్పటికే కల్తీ, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు నిషేధిత రంగులు, వాడిన హోటళ్లు, స్వీట్ దుకాణాలు, కిరాణా దుకాణాలపై దాడులు నిర్వహించి 35కి పైగా కేసులు నమోదు చేశామని తమ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నామని ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం లేదని వారు తెలిపారు.

# తీగల వంతెన బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేయాలి

**ఖమ్మం బ్యూరో మార్చి 15, ప్రభాతవార్త**

ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శనివారం మంత్రి, ఖమ్మం కాల్వొడ్డులోని మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కేబుల్ బ్రిడ్జి పనులు రెండు వైపులా నుంచి సమాంతరంగా చేపట్టాలని, జూన్ లోపు ఎరక్షన్ పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి మణిహారంగా ఉండే విధంగా, హైదరాబాద్ లోని దుర్గం చెరువు వద్ద ఉన్న మోడల్ లో లాగా మన ఖమ్మం నగర ప్రధాన నది మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు.180 కోట్లతో ప్రభుత్వం ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తుందని, బ్రిడ్జి నిర్మాణ పనులకు 141 కోట్లు, 39 కోట్లు భూ సేకరణ పరిహారానికి కేటాయించడం జరిగిందని అన్నారు. 24 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ప్రారంభంలో పనులు కొంత ఆలస్యమయ్యాయని అన్నారు.ప్రస్తుతం పనులు వేగవం తంగా జరుగుతున్నాయని, వర్షాకాలం కంటే ముందు తూర్పు భాగం పనులు పూర్తి చేసుకుంటామని , అనంతరం పడమర వైపు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేస్తున్నా మని అన్నారు.కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ, చిన్న, చిన్న వ్యాపారులకు అవసరమైన సహకారం ప్రభుత్వ నుంచి అందించేందుకు కలెక్టర్ అధ్యక్షతన ప్రయత్నాలు జరుగుతున్నా యని అన్నారు. బ్రిడ్జ్ నిర్మాణంలో ఎటువంటి ఆస్తి కోల్పోయిన జీవనోపాధి కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోవడానికి వీలులేదని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించిన అప్రోచ్ రోడ్డును 6 లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని అన్నారు. రహదారులు విశాలంగా ఉంటే పట్టణ ప్రజలకు, వ్యాపారస్తుల కు మంచి లాభం ఉంటుందని అన్నారు.ప్రజల కోరిక మేరకు ఖమ్మం నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని అన్నారు. విశాలమైన రహదారులతో త్వరగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. బైపాస్ రోడ్డు, కస్బా బజార్ లో రోడ్డు విస్తరణ చేయడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైందని మంత్రి గుర్తు చేశారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం మీదుగా రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తవుతుందని అన్నారు. పొన్నెకల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డుకు జాతీయ రహదారికి అమరావతి రాజధాని రోడ్డు కనెక్ట్ చేస్తూ 120 కోట్లు మంజూరు చేసామని అన్నారు. ఖమ్మం పట్టణం ట్రాఫిక్ ఫ్రీ చేసే దిశగా రాజమండ్రి, అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం, వాటిని కనెక్ట్ చేసేందుకు కూడా పనులు మంజూరు చేసామని అన్నారు. సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణ, నిర్మాణ పనులు వేగవంతంగా చేసేందుకు సహాయ, సహకారాలను కలెక్టర్ అందిస్తున్నారని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు, మీడియా పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ. హేమలత, ఈ.ఈ. యుగేందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవి కుమార్, ఆర్ అండ్ బి డిఈ చంద్ర శేఖర్, జెఈ విశ్వనాథ్, విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి సిన్హా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ప్రత్యేక రాజ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆర్‌సి నెంబర్: 54/జనరల్/2025 తేదీ:13. 03.2025 తేదీనాడే విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. 15 నుంచి అన్ని యాజమా న్యాల పాఠశాలలూ ఉదయం 8నుంచి12.30 దాకా మాత్రమే నడపాలని అందులో చెబితే.,దాని అమలుకి ఈ ప్రైవేటు వాళ్ళకి సమయం దొరకలేదనడం ఆలోచించాల్సిందే.

**ఆర్డర్ ధిక్కరిస్తే ఏమవుతుంది**

ప్రభుత్వ ఆదేశాలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ధిక్కరిస్తే అందుకు తీవ్ర పరిణామాలుంటాయని తెలంగాణా సర్కార్ గతంలో అనేకమార్లు హెచ్చరించింది. గుర్తింపులు రద్దుచేయడం, ఎన్‌ఓసి లు ఇవ్వకుండా ఆపడం చేయాలని సూచించారు. 2018 మార్చి 17 తేదీన కూడా హైద్రాబాద్‌లో ఇదే విషయమై రభస చెలరేగింది. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల వారు మధ్యాహ్న పాఠశాలలు పెట్టడంలేదంటూ చాలామంది విద్యార్థుల తలితండ్రులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. హైద్రాబాద్ డిఈఓ వెంకటనర్సమ్మ దీనిపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, అందుకు బాధ్యులైనవారిపై చర్యలు చేపట్టారు. జాతీయ దినపత్రికలు కూడా ఈ విషయాన్ని రిపోర్ట్ చేశాయి.

**అప్పుల వసూళ్లకై పంతుళ్లకు బెదిరింపులు**

ఓ పాఠశాలలోనైతే ఏకంగా అప్పుల వసూళ్ళకోసం తమవద్ద పనిచేసే పంతుళ్ళను బెదిరిస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. సదరు యాజమాన్యం లక్షలాది రూపాయల్ని వడ్డీలకు తిప్పుతున్నది. అది వారి వ్యక్తిగత విషయం అందులో తప్పేలేదు. కానీ ఆ యజమాని నేరుగా ఈ అప్పుల తాలూకా ప్రోనోట్లు, బ్యాంకు బ్లాంక్ చెక్కులు సిబ్బంది పేరుతో తీసుకోవడం ఇక్కడ గమనార్హం. ఓ మహిళా టీచర్ దీనికి సంబంధించి అనేక ఆసక్తికర విషయాలను ప్రభాతవార్త ముందుంచింది. యజమాని తెరవెనకే ఉండి, ఎక్కడా తన పేరు బయటికి రాకుండా, తన సిబ్బందిని బినామీలుగా వాడుకుని న్యాయ పోరాటం చేస్తున్నట్లు తెలుస్తున్నది. మనీ రికవరీ-ఎన్‌ఎ ఏక్ట్ ల కింద కోర్టుల్లో కేసులు వేస్తుంటే ఈ లావాదేవీలతో ఎలాంటి సంబంధం లేని వారు నానా అవస్థలు పడుతున్నారు. మహిళలని కూడా చూడకుండా అప్పులిచ్చేసందర్భంలో తీసుకున్న చెక్‌ల ద్వారా కేసులు ఫైల్ చేస్తున్నారు. కోర్టుల చుట్టూ వీళ్ల తిరిగి ఇబ్బంది పడుతుండగా చివరికి మనీ రికవరి మాత్రం ఆ సార్ జేబులోకి వెళుతున్నట్లు ఆధారాలు చిక్కాయి. ఇక్కడొక న్యాయసంకటాన్ని విప్పి చెప్పాలి. అప్పులు ఇచ్చింది ఒకరు.,కోర్టుల్లో నలిగేది మరొకరు. అయితే ఈవిషయంలో "నాకేం సంబంధం" అని తప్పుకోడానికి వీల్లేదు. ఎందుకంటే కోర్టుల్లో ఓడినవారిని అడిగితే.,తాము అప్పు ఎవరి దగ్గర తీసుకున్నామో, కేసులు ఎవరిపేరుతో పడ్డాయో చెప్పేస్తారు. ఆదాయప్పన్ను నుంచి తప్పించుకోడానికి ఆ వడ్డీ వ్యాపారి ఇలా నాటకాలాడుతున్నారనేది నిర్వివాదాంశం. అంతే కాదు ఎన్‌ఏ ఏక్ట్ విషయంలో గమనిస్తే ఇలా అమాయకులైన మహిళా టీచర్లను బినామీలుగా వాడుకుని కేసులు వేస్తే రేపొద్దున్న ట్రయల్ సందర్భంలో వీళ్ళ "సోర్స్ ఆఫ్‌ఇన్‌కం" ప్రశ్నార్థకమైతే న్యాయస్థానం ముందు తలదించుకోవాల్సిన అగత్యం పడుతుంది. అంతా మంచిగా సాగినంత సేపూ ఫర్వాలేదు. ఏదయినా సాంకేతిక అవాంతరం వచ్చి నెత్తిన పడితే ఈ బినామీల పాట్లు అన్నీఇన్నీ కావనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలంగాణా రాష్ట్ర విద్యాచట్టంలోని సెక్షన్ 27 ప్రకారం పాఠశాలల యాజమాన్యాలు తమ సిబ్బందితో ఇలాంటి పనులు చేయించడం చట్టవిరుద్ధమని నిర్దేశించారు. ఎన్నికలు-సెన్సెస్-పాండమిక్ సందర్భాల డ్యూటీలు మినహా మరే ఇతర విద్యేతర విధులూ వాళ్ళకి అప్పగించరాదని, అలా చేసినట్లు నిరూపణ అయితే కఠిన చర్యలుంటాయని ఆ సెక్షన్ హెచ్చరించింది. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఏకంగా ఆ యజమాని తన సిబ్బందిని కోర్టుల చుట్టూ తిప్పుతూ.,అప్పులు వసూళ్లకోసం హింసిస్తుంటే మరి దీన్ని ఎలా విశ్లేషించాలి. ఈ అంశాలపై సమగ్ర కథనాలను అందించడం జరుగుతుంది.

# కాన్సీరామ్ సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయం

**ఘనంగా కాన్సిరాం జయంతి వేడుకలు**

**ఖమ్మం మార్చి 15, ప్రభాతవార్త:**



మహనీయుడు కాన్సిరాం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అటువంటి మహనీయుని ఆశయాలను కొనసాగించాలని బౌద్ధ ధర్మ ప్రచారకులు బసవయ్య ఉపా సకులు, బిఆర్ఎస్ స్టేట్ యువజన విభాగం రాష్ట్ర నాయ కులు నందిగామ రాజ్ కుమార్ జానీ పేర్కొన్నారు.శనివారం కాన్సిరాం జయంతి వేడుకలు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి సీనియర్ నాయకులు మట్టే గురుమూర్తి, మాజీ జిల్లా అధ్యక్షుడు దామళ్ళ సత్యనారాయణ, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు కొరకొప్పుల రామారావు,గుర్రం మనోజ్,కొండ్రు రాజు గద్దల ప్రవీణ్,కొమ్ము రవి, అక్బర్, సాయి, శ్రవణ్, వాసు, సందీప్, యస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీబహుజనులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన సిద్ధాంతాలను, హింస మార్గాన్ని వీడండి.

సరెండర్ అయ్యారన్నారు. సరెండర్ అయిన వారిలో 48 మంది పురుషులు, 16 మంది మహిళలు..మొత్తం 64 మంది ఉన్నారు. జన జీవన స్రవంతిలో కలుస్తున్న వారికి జిల్లా పోలీసులకు సిఆర్పిఎఫ్ అధికారులు సంయుక్తంగా ప్రజలతో మమేకమై ప్రజలను ఒప్పించి ప్రభుత్వ విధానాలు చేరే విధంగా చేస్తామన్నారు. మావోయిస్టుల సరెండర్ కు కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ పోలీసులు సిఆర్పిఎఫ్ అధికారులకు అభినందనలు తెలిపారు. సరెండర్ అయిన మావోయిస్టులకు ప్రశాంత జీవనం గడపడానికి వ్యవసాయం ,ఉద్యోగం, ఉపాధి బిజినెస్ చేసుకోవడానికి చేయూతనిస్తామన్నారు. కుటుంబ సభ్యులతో ప్రశాంతం గడిపేందుకు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తాం ..సహకారం అందిస్తాం అన్నారు. ఏసియం సభ్యులు..దేవా..ఊంగాలకు ప్రభుత్వం తరపున 25 వేల నగదు రివార్డును ఐజి అందజేశారు.. ఇంకా వందమందికి పైగా అజ్ఞాతంలో ఉన్నారని, కాలం చెల్లిన సిద్ధాంతాలను, హింస మార్గాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలవాలని అన్నారు. అజ్ఞాతంలో ఉన్న వారిని పోలీసుల తరపున సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. సరెండర్ మావోయిస్టులకు ప్రభుత్వం తరపున రావాల్సిన రివార్డులు . జీవితం ప్రశాంతంగా గడిపేందుకు తప్పకుండా సహకారం అందిస్తామని అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలకు వెళ్లి,ప్రజలతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటాము.. మావోయిస్టు కుటుంబ సభ్యులు అజ్ఞాతంలో ఉన్నవారు లొంగిపోయేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కోటి విష్ణువర్ధన్ఆచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## రామాలయంలో నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లా పెనమలూరులోని కానూరుకు చెందిన చంద్రశేఖర్, సౌజన్య దంపతులు రూ.లక్ష విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రావులోజు సత్యనారాయణ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతి జూనియర్ కాలేజ్(199597 )ఖమ్మం పూర్వ విద్యార్థుల సంఘం సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసాపురం లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం (61మంది విద్యార్థులకు ) జామెట్రీ బాక్స్, స్కేలు, పెన్నులను ట్రస్ట్ ప్రతినిధి మోహనాచారి వైట్ నగర్ ఉపాధ్యాయుడు ద్వారా శనివారం వితరణ చేశారు. పాఠశాల తల్లిదండ్రుల సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పదో తరగతి చదివే పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలందరికి మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ... రావులూజు సత్యనారాయణ మెమోరియల్ ట్రస్ట్ ఫౌండేషన్ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించిన సహాయ సహకారానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణ బొర్రయ్య, చిలకమర్రి శ్రీనివాస్, కృష్ణ,స్వామి, కేజీయ తోపాటు పాఠశాలలో చదివే 61 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షీరామ్ సాహెబ్ జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, సామాజిక శాస్త్ర వేత్త బహుజన రాజ్యాధికార సాధకులు మాన్యశ్రీ కాన్షీరామ్ సాహెబ్ 91 జయంతి కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ములకపాడు సెంటర్ నందు మండల అధ్యక్షుడు తుర్రం. రాజు అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథి గా హాజరైన మండల ఇన్ చార్జ్ కొప్పుల నారాయణ కాన్షీరామ్ సాహెబ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎస్సి ఎస్టి బిసి మతమైనారిటీ ప్రజలను ఏకం చేసి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అధికారం సాదించి అణచివేత కు గురైన సామాజిక వర్గానికి చెందిన మాయావతి ని నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసి అంబేద్కర్ భావజాలానికి ఓట్లు రావన్న వారి నోరు మూయించిన ఘనుడని అన్నారు. కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు జక్క వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్, పెడకం. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## యువతిని కిడ్నాప్ చేసిన వ్యక్తి అరెస్ట్...

**- చోరీ కేసుల్లో దొంగిలించిన సొత్తు రికవరీ**

**- విలేకరులతో డిఎస్పీ రెహమాన్**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త):



గత నెలలో పోస్ట్ ఆఫీస్ అడ్డా వద్ద కూలి పనుల కోసం ఎదురుచూస్తున్న ఇద్దరు యువతులను పనులు చూపిస్తారని చెప్పి ఆటోలో ఎక్కించుకొని అత్యాచార్యతనానికి పాల్పడినా సంఘటనలో పరారీలో ఉన్న నిందితుడిని ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు శనివారం లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు... గత నెల 10 వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో కొత్తగూడెం లోని ఏస్టాఫీస్ అడ్డా వద్ద కూలీ పనుల కోసం ఎదురు చూస్తున్న ఇద్దరు అమ్మాయిలను, ముద్దాయి అయిన పాపకల్లు గ్రామం, జూలూరుపాడు, మండలానికి చెందిన దంసలపుడి నరసింహారావు అలియాస్ ఉగ్గం, కూరగాయలు కోసే పని మరియు గిన్నెలు శుభ్రం చేసి పని ఉన్నదని దాని కోసం 700/ రూపాయలు ఇస్తానని చెప్పి, వారిని, గతంలో మహబూబాబాద్ లో దొంగిలించిన ఆటోలో ఎక్కించుకున్నాడు. పాల్వంచకి దగ్గరలో గల పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న సమ్మక్క సారక్క ఆలయం వద్ద ఒక అమ్మాయిని దింపి, అక్కడే ఉండమని చెప్పి, తరువాత మరో అమ్మాయిని, కూరగాయలు తీసుకువద్దామని ఇల్లందు వైపు తీసుకువెళ్లి, అనిశెట్టిపల్లి అటవీ ప్రాంతానికి చేరుకుని, అక్కడ ఆమెను ఇష్టపడుతున్నానని, తన లైంగిక కోరిక ను తీర్చాలని అడుగగా ఆమె, దానికి ఒప్పుకోక పోవడంతో, బలవంతం గా ఆమె దుస్తులను విప్పడానికి ప్రయత్నించగా, ఆమె తన సెల్ ఫోన్తో అతని ముఖంపై కొట్టగా, వెంటనే అతను తన జేబులోంచి కత్తిని తీసి తనతో పడుకోవాలని అట్టి కత్తితో బెదిరించాడు. ఆమెపై దాడి చేయగా ఆమె ఎడమ చెంపపై రక్తగాయం కాగా అతను భయపడి అమ్మాయిని అక్కడే వదిలి, అట్టి ఆటో తన వద్దనే ఉంటే పట్టుకుంటారని భయపడి, అదే రోజు అట్టి ఆటోను, దాతకొండ అడవి ప్రాంతంలో వదిలి, ఖమ్మం వెళ్లిపోయు కొన్ని రోజులు అక్కడే ఉండి, అతని జల్సాలకి డబ్బులు లేకపోవడంతో, హనుమకొండ కు వెళ్ళి కోర్టు పరిసరాలలో ఉన్న గిలీ 04 గేది 9280 నంబరు గల ఒక ఆటోను, ఆటో లో వున్న వ్యక్తి వద్ద చేసి ను దొంగిలించాడు. అట్టి ఆటో ను తోలుకుంటూ అతని ఊరు పాపకల్లుకు వస్తూ మధ్యలో వినోభానాగర్ నందు ఒక ఇంట్లో ఒక శివీదివీ సెల్ ఫోన్ దొంగిలించినాడు. ఈ రోజు అతను దొంగిలించిన అది ఆటో తొలుకుంటూ పాల్వంచ వెళ్ళి తిరిగి వస్తుండగా, సుమారు 3 గంటల సమయంలో, వన విహార్ ఫారెస్ట్ కాంప్లెక్స్ ముందు గల మెయిన్ రోడ్డు వద్ద, పోలీసు వారు వాహనాల తనికీలు చేస్తూ అతను పట్టుకొని అతని వద్ద నుండి అట్టి దొంగిలించిన ఆటో గిలీ 04 గేది 9280, రెండు సెల్ ఫోన్ లు మారియు అతను అమ్మాయి పై దాడి చేసిన కత్తిని స్వాధీన పర్చుకున్నారు. ఇదేవిదంగా ఈ సంవత్సరం జనవరి నెలలో ఖమ్మం జిల్లా, బోనకల్, బోసు బొమ్మె సెంటర్ నందు, ఒక ఇంటి వద్ద నుండి గిలీ04 గేని 2935 నంబరు గల ఒక ఆటోని దొంగిలించి, కొన్ని రోజులు. అట్టి ఆటోని తోలడం ద్వారా వచ్చిన డబ్బులను, నా జల్సాలకి వాడుకొని, అట్టి ఆలోని రావి నూతల గ్రామ శివారులో వదిలివేసినాడని ఒప్పుకున్నాడు.

## నూగురు( చర్ల ) మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషిచేస్తా.

**-మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు**

చర్ల , మార్చి 15, ( ప్రభాతవార్త ) :



చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు అన్నారు. నూగూరు ( చర్ల ) వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా శుక్రవారం పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధి గా అటవు శాఖ అభివృద్ధి చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. చేపట్టిన పదవికి వన్నె తెచ్చి మార్కెట్ అభివృద్ధి కి కృషిచెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో విద్యరంగానికి 30!! నిధులు కేటాయించాలి

**- ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ డిమాండ్.**

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చి 15 :*



ఈనెల 19 వ తేదీన ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న 2025 2026 రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 30 శాతం నిధులు కేటాయించి, రాష్ట్రంలో గత కొన్ని ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి 4000 కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన బడ్జెట్ల లో ప్రతిసారి విద్యారంగం నిరక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు , కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు అనుగుణంగా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సంస్థలను , ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలు నుండి రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉందని దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఫీజు రెంబర్స్ స్కాలర్షిప్ కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఆర్టీసీ డిపో ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ ప్రారంభం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




ఎండల తీవ్రత దృష్ట్యా ఆర్టీసీ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శనివారం నుంచి ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిఎం తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం మజ్జిగ ప్యాకెట్లను ఆర్టీసీ ఉద్యోగులకు పంపిణీ చేశారు. ప్రతి రోజు ఉదయం 11.30 గంటల నుంచి డిపో గేట్ ఉన్న సెక్యూరిటీ వారి వద్ద) ఈ కార్యక్రమం జరుగునని కావున ఉద్యోగులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి

### -బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*

శాసనసభలో ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ... శాసనసభ స్పీకర్ మీద ఎటువంటి ఆరోపణలు జగదీశ్వర్ రెడ్డి చేయలేదని, స్పీకర్ మీద గౌరవం బిఆర్ఎస్ పార్టీకి కూడా ఉందని, కావాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సస్పెండ్ చేపించారని, శాసనసభ విధానాలకు నిర్ణయాలకు అనుగుణంగా మాట్లాడే సీనియర్ శాసన సభ్యుడు జగదీశ్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో.కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, మండల నాయకులు అయినాల రామకృష్ణ, కాపుల సూరిబాబు, తూతీక ప్రకాష్, అంబటికర్ర కృష్ణ, నానిపల్లి శ్రీను, బాసిపోయిన మోహన్ రావు,రావూరి రవికిరణ్, బద్ది బాబి, ఇమంది నాగేశ్వరరావు, మురాలడానియల్ ప్రదీప్, మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి,తెల్లం రాణి, గంపల రవి కుమారి, స్రవంతి తదితరులు ఉన్నారు.



## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన టీఎన్జీవోఎస్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వజూనియర్ కాలేజీలో ఉన్న హై స్కూల్ భద్రాచలం నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్, పెన్సిల్, ఎరేజర్, పౌచ్‌లను శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నేడు ఎందరో విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే పెద్ద ఆఫీసర్లు అయ్యారని, అటువంటి వారందరినీ ఆదర్శంగా తీసుకొని మీ భవిష్యత్తుని విద్య ద్వారా బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవలసిన బాధ్యత మీ మీదే ఉన్నదని తెలియజేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షలందు అత్యధికమైన మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని తెలిపారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ టీఎన్జీవోస్ భద్రాచలంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుమర్తి అపర్ణ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా, శ్రీనివాస్, సీతారాములు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ సమస్యలను ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి కర్రా అనిల్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఏఫ్ డబ్ల్యూజే కార్యదర్శి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కర్రా అనిల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు డి.రవికుమార్, జిల్లా నాయకులు మధులిక,కటారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అందని ద్రాక్ష లాగా ఉపాధి హామీ పని

### -వ్యకాస

*సారపాక, ప్రభాతవార్త:*



బూర్గంపాడు మండలం సారపాక ప్రాంతంలో ఉపాధి పని ప్రదేశంలో సందర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఉపాధి కార్మికులకు కనీసానికి రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని, రూ.300 కూడా ఇవ్వట్లేదని, 150 నుండి 200 వరకే పడుతున్నాయని మండిపడ్డారు. ఆ ప్రాంతంలో మంచినీళ్ల సహకారం గాని టెంట్లు, మెడికల్ కిట్టు, ఆటో చార్జీలు ఎటువంటి సహకారాన్ని ప్రభుత్వం అధికారులు అందించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి ఉపాధి పని రోజు రోజు దిగజారుస్తుందని, బడ్జెట్లో డబ్బులు కేటాయించట్లేదని, కనీసానికి రూ.2.5లక్షల కోట్ల ఉపాధి పనికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి వీరమ్మ, విజయలక్ష్మి, రమణ, లక్ష్మణ్, రాందాస్, ధనలక్ష్మి, ప్రసన్న, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో టోర్నమెంట్ నిర్వహించాలి

### -ఎన్ ఎస్ ఆర్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీల ప్రారంభోత్సవం

### -సిఐ రాజువర్మ

*చర్ల : మార్చి 15, ( ప్రభాతవార్త ) :*



క్రీడల మానసిక ఉల్లాసానికి శారీరిక శ్రమకు ఎంతో దోహద పడతాయని ఎన్ ఎస్ ఆర్ ( నక్కిబోయిన శ్రీనివాస్ యాదవ్ ) క్రికెట్ టోర్నమెంట్ ఎటువంటి గొడవలు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించాలని సిఐ రాజువర్మ అన్నారు.రాళ్లగూడెం గ్రామంలోని శుక్రవారం సాయంత్రం టోర్నమెంట్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిందని ఏజన్సీ ప్రాంతంలో యువతలో మంచి క్రీడా నైపుణ్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకొని జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనభర్చాలని అన్నారు.పోలీస్ శాఖ చర్లలో క్రీడా ప్రాంగణ నిర్మానికి నిధులు మంజూరు చేసిందని త్వరలోనే గ్రౌండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.అనంతరం పోలీస్ శాఖ టోర్నీ నిర్వహణ టీమ్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది.నేటి నుండి రెగ్యులర్ గా మ్యాచ్ లు జరుగుతాయని నిర్వహణ కమిటీ సభ్యులు పొడియం మురళీ ఉబ్బా తోటమల్ల రవి తెలిపారు.ఈ కార్యక్రమంలో నక్కిబోయిన సాయి, గోసుల మురళీ, గోసుల సునీల్ ,సీనియర్ క్రికెటర్ హిమగిరి, బోళ్ల వినోద్, ఆలం ఈశ్వర్, కాకి అనీల్ తదితరులు పాల్గొన్నారు.




## జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయలి

### -బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిరసన

*చర్ల, మార్చి 15 ( ప్రభాతవార్త ) :*

మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్వంలో స్థానిక తహసీల్దారు కార్యలయ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బిఆర్ ఎస్ మండల అద్యక్ష కార్యదర్శి లు దొడ్డి తాతారావు ఐనవోలు పవన్ కుమార్ లు మాట్లాడుతూ అసెంబ్లీ లో ప్రజల తరఫున ప్రశ్నించిన జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేయడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు.తక్షమే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గీత, కోదండరామయ్య, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంబత్తిని రాంబాబు, బీసీ సెల్ కార్యదర్శి వేములవాడ కృష్ణార్జునరావు, ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, సూర్యనారాయణ, రాజు, దినసర భాస్కర్ రెడ్డి, రామరాజు, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయి, సంతపురి సతీష్, కుంజ చంటి ,అంబోజి సతీష్, తడికల చంద్రశేఖర్, బట్ట కొమరయ్య, ఎడ్ల రామదాసు, సృజన్, గంపల రమేష్, టౌన్ కార్యదర్శి గాదంశెట్టి కిషోర్, యూత్ కార్యదర్శి కుక్కడపు సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న కల్వర్టుకు తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలి

### -లేదంటే రహదారి దిగ్బంధం చేపడతాం

### -బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తూరుబాక గ్రామం వద్ద ప్రమాద భరితంగా వారిన కల్వర్టు, రోడ్డులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం పరిశీలించారు. తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని, త్వరలో రహదారి దిగ్బంధం చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే భద్రాచలం,వెంకటాపురం ప్రధాన రహదారి పూర్తిగా పాడై పోయి నిత్యం ప్రమాదాలు జరిగి,మృత్యువాత పడుతున్న,అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నా ప్రభుత్వం స్పందించక పోవడం,ఈ నియోజక వర్గ ఎమ్మెల్యే కూడా కనీసం పట్టించుకోకపోవడం తో ప్రయాణికులు,వాహనదారుల పాలిట శాపంగా మారిందని అన్నారు. తురుబాక గ్రామం వద్ద కల్వర్టు శిధిలమై అర్ధ సంవత్సర కాలం అయినప్పటికీ కనీసం నిర్మాణ విషయం పట్టించుకున్న దాఖలాలు లేవని, డైవర్షన్ రోడ్డు దుమ్ము ధూళి వల్ల అనేక మంది ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతున్నారని, తక్షణమే రహదారి,కల్వర్టు నిర్మాణ చేపట్టాలని డిమాండ్ చేశారు. త్వరలో తూరుబాక వద్ద రహదారి దిగ్బంధం చేపడతామని హెచ్చరించారు.ఈ రహదారి పరిశీలించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్,మండల కన్వీనర్ కణితి రాముడు,కో. కన్వీనర్ ఎం.డీ.జానీ పాషా,పీఏసీఎస్ డైరెక్టర్ బొల్లి వెంకట్రావు,నాయకులు దామెర్ల శ్రీనివాస రావు,జుంజూరి జయసింహ,మాజీ సర్పంచ్ భూక్యా చందు,మాజీ ఎంపీటీసీ మడకం రామారావు,కుమ్మరికుంట సూర్య,పాండ్రు రాంబాబు, కుమ్మరికుంట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ కొరకు ఆడిట్ సిబ్బందితో తనిఖీ

రుద్రంపూర్, మార్చి 15 (ప్రభాతవార్త):



కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు మార్చి నెలలో అర్హతను అనుసరించి అన్యువల్ ఇంక్రిమెంట్ యొక్క బేసిక్ అప్డేషన్ కొరకు కార్పొరేట్ లోని ఆడిట్ డిపార్ట్మెంట్ వారిచే తనిఖీ చేయించడం జరిగింది. గతంలో ఈ అన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పొరేట్ లోని కొత్తగూడెం రీజియన్ ఆఫీస్ కు వెళ్ళి ఆడిటింగ్ జరిగేది. ఇప్పుడు ఈ ప్రక్రియను కొత్తగూడెం ఏరియా ఆడిట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కోసం, ఎటువంటి జాప్యం జరగకుండా ఉండుట కొరకు ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం రీజియన్ వారే వారి యొక్క బృందంతో ఈ ఆడిటింగ్ ను కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్ లలో పనిచేయు సంబంధిత క్లారికల్ సిబ్బందిని కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశపరిచి మైన్స్, డిపార్ట్మెంట్ ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ ను ఆడిటింగ్ చేయించడం జరిగింది. అలాగే ఆడిటింగ్ లో వ్యక్తపరిచిన సందేహాలను పరిష్కరిస్తూ తగిన సమయంలో సుమారు 1875 మంది ఉద్యోగుల యొక్క బేసిక్ అప్డేషన్ ప్రపోజల్స్ ను ఆడిటింగ్ చేస్తున్నారు ఇందులో 1570 మంది ఉద్యోగులు డైలీ రేటెడ్ వారు ఉండగా 305 మంది మంత్లీ రేటెడ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిజిఎం (పర్సనల్) తో పాటు సీనియర్ పిఒ ఎం.మురళి, ఇంటర్నెట్ అడిట్ డిపార్ట్మెంట్ అధికారి దినేష్ మరియు వారి ఆడిటింగ్ బృందం అలాగే కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్ లలో పనిచేయు సంబంధిత క్లారికల్ సిబ్బందిని పాల్గొనడం జరిగింది.

## సీతారామ ప్రాజెక్టు నీళ్ల జూలూరుపాడు మండలానికి ఇవ్వాలి...

**- న్యూడెమోక్రసీ డిమాండ్**

జూలూరుపాడు, మార్చి 15 (ప్రభాతవార్త):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఇక్కడ మండలాలకు ఇవ్వకుండా బయట ప్రాంతాలకు తరలించడానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో జరిగిన కార్యక్రమం ను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎస్కే ఉమర్ మాట్లాడుతూ... సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఏజెన్సీ మండలాలకు ఇవ్వకుండా ఇక్కడ రైతులను నట్టేట ముంచుతూ బయట ప్రాంతాలకు తరలిస్తున్నారని వారన్నారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఇక్కడ జూలూరుపాడు మండలంలో ఇవ్వకుండా కాలువ తీసి ఆ కాలవ ద్వారా పక్కన ప్రాంతాలకు తరలిస్తున్నారని ఇక్కడ రైతులకు మాత్రం ఇవ్వడం లేదని ఇది చాలా దుర్మార్గమని వారన్నారు. ముగ్గురు మంత్రుల కుట్రలో నీళ్ల వారి ప్రాంతాలకు తరలించుకుంటున్నారని వారి విమర్శించారు. జర సూత్రాల ప్రకారం చూసుకున్న ఇక్కడ ప్రజలకు నీళ్ల ఇచ్చినాకనే మిగులు నీళ్ళని బయట ప్రాంతాల తరలించాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా వీరు ఇక్కడ ప్రజలకు ఇవ్వకుండా ఇక్కడ రైతులకు ఇవ్వకుండా బయట ప్రాంతాలకు ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం అని వారి పేర్కొన్నారు. తక్షణమే జూలూరుపాడు మండల ప్రజలకు రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఇవ్వాలని వారు అన్నారు. లేనియెడల రైతులతో దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వల్లోజి రమేష్ నాయకులు బత్తుల గోపి,తెన్నెల్ల వెంకటేశ్వర్లు,రాంబాబు,రామయ్య తదితరులు పాల్గొన్నారు.




## సీఎం, మంత్రి ఫ్లెక్సీలకు పాలాభిషేకం..

లక్ష్మీమీదేవిపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త):



భద్రాద్రిజిల్లా లక్ష్మిదేవిపల్లి మండలం మైలారంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి ఆద్వర్యంలో పాలాభిషేకం చేశారు. మైలారం గ్రామాన్ని ప్రజాపాలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మోడల్ విలేజ్ గా, పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేసిన శుభసందర్భంగా ఈ కార్యక్రమం చేశారు. అనంతరం తూము చౌదరి మాట్లాడుతూ.... ఈ దేశంలో, రాష్ట్రంలో, నిరుపేద, దళిత,గిరిజన,వెనుకబడిన,మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ కన్నతల్లిలా అదరిస్తుందని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వములో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు నాగ సీతారాములు, సొసైటీ ఉపాధ్యక్షులు కూచిపూడి.జగన్, పెదబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్, వజ్జరాజు, దేవరగట్ల.ప్రసాద్, వడ్డెం.సతీష్, పరమేష్ యాదవ్, నరబోయిన.నరేష్, బండా వెంకటేశ్వర్లు, బరపటి.ప్రసాద్, బరపతి.శ్రీను, వర్ష.నరసింహ, ఎట్టి.వెంకన్న, బొర్రా.శంకర్, పాయం.లక్ష్మినర్సు, బలరాం నాయక్, భట్టు శంకర్, గుమ్మడి ప్రసాద్, దయ్యాల.సమ్మయ్య, ఉబ్బని రాజు, యసరపు నరసింహ, మాచర్ల.శ్రీను, విజయ్, మల్లేష్, సీతయ్య, ప్రభాకర్, రామారావు, సుధాకర్, జుత్తు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు సేవలు...

కొత్తగూడెం, మార్చి 15 (ప్రభాతవార్త):



వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్ లో అన్ని 33రేజు 11రేజు స్తంభాలకు యూనిక్ పోల్ నెంబర్ పెయింటింగ్ ప్రక్రియను చేపట్టామని, ఇప్పటి వరకు 33కెవి పోల్ నంబరింగ్ 31 పూర్తి అయ్యాయని, 11కెవి పోల్ నంబరింగ్ 2922 పూర్తి చేశామని తెలిపారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ పోల్ నెంబర్ ద్వారా అక్కడి లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను త్వరితగతిన పరిష్కరించవచ్చని అన్నారు. దీని ద్వారా అంతరాయాల సమయాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఇట్టి యూనిక్ పోల్ నంబరింగ్ వలన 33రేజు 11రేజు విద్యుత్ లైన్ల క్రమబద్ద నిర్వహణ. యూనిక్ పోల్ నంబర్లను ఉపయోగించి విద్యుత్ లైన్లు క్రమబద్ధంగా సిబ్బంది పరంగా విభజించి, దశల వారీగా నిర్వహణ చేపట్టి, అట్టి నిర్వహించిన తాలూకు వివరాలు నమోదు ప్రక్రియ సులభతరంగా చేపట్టవచ్చున్నారు. విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించడంలో యూనిక్ పోల్ నంబరింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని వివరించారూ.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కాంట్రాక్టు పద్దతిలో నియామకాలు చేయొద్దు

రుద్రంపూర్, మార్చి 15 (ప్రభాతవార్త):



సింగరేణి సంస్థలో చీఫ్ సెక్యూరిటీ సర్వీస్, చీఫ్ ఆఫ్ మెడికల్ ఆఫీసర్ కాంట్రాక్ట్ బేసిస్ మీద నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. అట్టి నోటిఫికేషన్ రద్దుచేసి సింగరేణి సంస్థలో పనిచేయుచు న్న సీనియర్ అధికారులకే అ బాధ్యత అప్పగించాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు ఐ ఎన్టియుసి కొత్తగూడెం ఏరియా నాయకులు మెమోరాండం అందించారు. కాంట్రాక్టు బేసిస్ మీద నోటిఫికేషన్ జారీ చేయడమైనది,అట్టి నోటిఫికేషన్ రద్దుచేసి సింగరేణి సంస్థలోని అనుభవం ఉన్న సీనియర్ అధికారులకు పరిపాలన బాధ్యత ఇవ్వాలని, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజుకు ఐఎన్టీయూసీ నాయకులతో కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ దీనిపై వా ళ్ళవైఖరి ఏమిటో కార్మిక వర్గానికి తెలియజేయాలని సూటిగా ప్రశ్నిస్తూ, ఈ సమస్యపై ఐఎన్టియుసి ద్వారా ఆందోళనకు సిద్ధమవు తామని ఈ సందర్భంగా తెలియ చేశారు, జి.ఎం సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపి కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, శనిగరపు కుమార్, సిహెచ్ సాగర్, ట్రెజరర్ భీముడు, బ్జీదుల రాజేశ్వరరావు, కాసర్ల సమ్మయ్య, ఎం. కొమురయ్య, కలవల శ్రీనివాస్, జల్లి కిరణ్, కుమార్ స్వామి, ఎస్డి యాకుబుద్దీన్, చందులాల్, సముద్రాల శ్రీనివాస్, భాను కమల్, శ్రీమన్నారాయణ, బి గోపాల్, గోవర్ధన్, క్రాంతి కుమార్, ప్రేమ్, బాబుదిన్, కేజీ శ్రీనివాస్, కట్ట నరసింహారావు, లక్ష్మీనారాయణ, రమకాంత్, రేవంత్ మిత్రులు శ్రేయోభిలాషులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ అనేది ఆధ్యాత్మిక నెల...

కొత్తగూడెం టౌన్ , మార్చి 15 (ప్రభాతవార్త):



ముస్లిం సోదరులకు రంజాన్ అనేది ఆధ్యాత్మిక నెల అని, ఇది స్వీయ నియంత్రణను కూడా అందిస్తుంది అల్లా పట్ల భక్తిని చాటి చెబుతుంది సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. రంజాన్ మాసంలో ఖురాన్ మానవళికి మార్గదర్శకంగా, నిర్ణయాత్మక, స్పష్టమైన రుజువులతో అవతరించింది రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి చెప్పారు. చాతకొండ హమాలి కాలనీ సాలె హీన్ మసీదు నిర్వాహకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో హాజరైన వారు మాట్లాడుతూ... మసీదు నిర్వాహకులకు ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు ఎండీ అక్బర్, అభి ద్ హుస్సేన్, షైక్ జహీద్, ఎండీ అన్వార్, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ స్థానంలో కూనంనేని

కొత్తగూడెం, మార్చి 15 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో శనివారం రోజు అసెంబ్లీ ఫైనల్ స్పీకర్ స్థానంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కూర్చొని సభను నడిపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిపై ప్రసంగిస్తున్న సమయంలో కూనంనేని ఫైనల్ స్పీకర్ వ్యవహరించారు.

## వ్యవసాయ సాంకేతికతను రైతులకు తెలియజేయాలి

**- ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు**

మధిర మార్చి 15 ప్రభాతవార్త :



వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పంటల సస్యరక్షణ విధానాలను క్షేత్రస్థాయిలో రైతులకు తెలియజేసే బాధ్యత ఆత్మ కమిటీ పై ఉన్నదని చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు అన్నారు. శనివారం మధిర ఆత్మ కమిటీ సమావేశం మధిర రైతు వేదికలో నిర్వహించారు. చైర్మన్ రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ఆత్మ కమిటీ సభ్యులందరూ శాస్త్రవేత్తల ద్వారా వ్యవసాయ రంగానికి నూతన వంగడాలు, సస్యరక్షణ, అందుబాటులో ఉన్న సాంకేతిక యాంత్రికరణ పద్ధతులపై పరిజ్ఞానాన్ని రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ బాధ్యతలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు కీలక భూమిక పోషించాలని కోరారు. ఏ డి ఏ స్వర్ణ విజయ చంద్ర మాట్లాడుతూ, ఆత్మ విధివిధానాలు, ఉద్దేశాల గురించి ఆత్మ డైరెక్టర్లకి వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణి దేవి మాట్లాడుతూ అపరాల సాగు వేసవిలో సాగు చేసే రకాలు,. ముఖ్యంగా పెసర, మినుము యొక్క రకాలు వివరించారు. కీటక శాస్త్రవేత్త నాగస్వాతి మాట్లాడుతూ అపరాల్లో విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో వివరించారు. భరత్ ప్రస్తుతం ఉన్న పంట విధానాల వల్ల వాతావరణంలో వచ్చే మార్పుల గురించి వివరించి రైతులు ఎలాంటి మెలుకువలు పాటించాలో చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్లోని ఐదు మండలాల మండల వ్యవసాయ అధికారులు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిర్మయ ఫౌండేషన్‌చే విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ పంపిణీ

కారేపల్లి మార్చి 15 ప్రభాతవార్త :



సింగరేణి మండలం పేరుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్నపదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు జ్యోతిర్మయి ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుగులోతు జ్యోతిర్మయి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల సమయంలో రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు పెన్సిల్లు ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్న సమయంలో విద్యార్థులకు అల్పాహారం స్నాక్స్ ఇస్తున్నట్టు తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకో రావడంతో పాటు పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదవాలని కోరారు .పేద విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు . ఈ కార్యక్రమం లో శ్రీలీల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ గారు, అజ్మీరా వీరు నాయక్ టి ఎస్ టి టు ఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ,రాములు, దేశ్య , రాంబాయి ఇతర ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు నవీన,రమ,హరీష్ ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## ఆరోగ్యభీమా జీవితాలకు ఇస్తుంది ధీమా

ములకలపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:



పోస్టల్ శాఖ అందిస్తున్న ఆరోగ్యభీమా పథకం మన జీవితాలకు భరోసాతో పాటు ధీమా కల్పిస్తుందని పోస్టల్ శాఖ పాల్వంచ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ మాలోత్ వీరన్న పేర్కొన్నారు. శనివారం ములకలపల్లి పంచాయతీ కార్యాలయంలో భీమాపథకాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న తమశాఖ అందిస్తున్న ప్రమాదభీమా, ఆరోగ్యభీమా పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆపద కాలంలో ఒకరిపై ఆధారపడే పరిస్థితి నుండి బయటపడొచ్చన్నారు. తక్కువ ప్రీమియంతోనే ఆయా పథకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ క్రమంలో గతంలో ప్రమాదభీమా చేసి ప్రమాదంలో దెబ్బతిన్న ఇద్దరికి భీమా నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియా పోస్ట్ బ్యాంక్ మేనేజర్ జగదీష్, ములకలపల్లి సబ్‌పోస్ట్‌మాస్టర్ కిరణ్, పోస్టల్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో ఉత్తరానక్షత్రం ప్రత్యేక పూజలు

పాల్వంచ టౌన్, మార్చి 15 (ప్రభాతవార్త):



తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తరానక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం తెల్లవారు ఝామునుండి దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి గణపతి హోమం, మహాభిషేకం, ప్రత్యేక అలంకరణ వంటి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కనగాల రాంబాబు, మల్లెల నాగేందర్, పవన్, రామారావు, రామా చారి, రామనర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి..

కొత్తగూడెం టౌన్, మార్చి 15 (ప్రభాతవార్త):



పట్టణంలో పెరిగిపోతున్న ఎండల కారణంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఓల్డ్ డిపో ఏరియా, రైల్వే స్టేషన్ ఏరియా, బస్టాండ్ సెంటర్, పోస్ట్ ఆఫీస్ ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా, రామవరం సెంటర్, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఇలా జనం రద్దీగా ఉండే ప్రాంతాలలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మేనేజర్ రవి ప్రసాద్ బాబుకు సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ వినతి పత్రం సమర్పించారు. గత సంవత్సరం కాకుండా ఎండలు పూర్తిగా తగ్గేదాకా ప్రజలకు ఉచిత నీరు అందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.




## ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

చంద్రుగొండ ప్రభాతవార్త :



ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా బిఆర్ఎస్ శ్రేణులు నాయకులు జరుపుకున్నారు శనివారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చంద్రుగొండ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సూరా వెంకటేశ్వరరావు ఇంటి వద్ద నామ జన్మదిన వేడుకలు నిర్వహించినారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు కొనగండ్ల వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధారా బాబు రాఘవులు సూర వెంకటేశ్వర్లు నరుకుల సత్యనారాయణ మేడ మోహన్ రావు భూపతి. రమేష్ సత్తి. నాగేశ్వరరావు సయ్యద్. బాదుషా రామరాజు శివ. శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు

చంద్రుగొండ ప్రభాతవార్త :



శాసనసభ నుండి బిఆర్ఎస్ శాసనసభ్యుడు జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ దిష్టిబొమ్మను జాతీయ రహదారిపై దహనం చేశారు రాష్ట్ర శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు తిలోదాకాలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ముక్తకంఠంతో ఆరోపించారు ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల అక్కని అటువంటి హక్కులను సస్పెన్స్ తో కాలరాయాలని చూడడం సరికాదన్నారు స్పీకర్ ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడం సరికాదన్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చ్ వాత పెడతారన్నారుఈ కార్యక్రమంలోని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు దారా బాబు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయ ణ సూర వెంకటేశ్వర్లు భూపతి రమేష్ మేడ మోహన్ రావు సత్తి నాగేశ్వరరావు మహమ్మద్ నగర్ బిఆర్ఎస్ యువ నాయకుడు బాదుషా అంజన్ రావు రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌ను కలిసిన పానిశెట్టి

పాల్వంచ టౌన్, మార్చి 15 (ప్రభాతవార్త):



మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ నేత శ్రీ ఈటెల రాజేందర్ను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు కలిశారు. హైదరాబాద్ లోని ఈటెల స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లాలో పార్టీ పటిష్టత గురించి చర్చించారు.

# సాగునీరు సజావుగా జరిగేలా ప్రణాళికలు..

**- చివరి ఆయకట్టు వరకు సాగర్ జలాలు అందిస్తాం**

**- సారునీరు వృధా కాకుండా రైతులు ఉపయోగించుకోవాలి**

**- ఆయిల్ ఫాం పంటలపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..**

**- నాగులవంచ, సీతంపేట సాగర్ కాలువ ఆయకట్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్**

చింతకాని ప్రభాతవార్త మార్చి 14 :



సాగర్ జలాలు కాలువలు ద్వారా సరఫరా అవుతున్న సాగునీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు అందేలా సమతుల్యతను పాటించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ అధికారులతో కలిసి మండలంలోని నాగులవంచ, సీతంపేట గ్రామాల్లో సాగర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సీతంపేట మేజర్ కాల్వ ద్వారా వదులుతున్న సాగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఆనతరం కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి సాగర్ ఆయకట్టు కెనాల్ గుండా నడుచుకుంటూ వారితో ముచ్చటించారు. కెనాల్ గట్టు వద్ద కూర్చోని సాగునీరు పై రైతుల అభిప్రాయాలు వాస్తవాలను చెప్పమన్నారు. పోలాల్లో పంటల పరిస్థితి, సరిపడా సాగునీరు వస్తుందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, కరెంటు సమస్యలు ఏర్పడుతున్నాయా అంటూ రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పుడు సాగునీటి సమస్యలు లేవని మరికొన్ని రోజులు ఆయకట్టుకు సజావుగా నీరు



ఇస్తే పంటలకు ఏలాంటి నష్టం ఉండదని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలుకు కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు. చెరువులు, ఎన్ఎస్పి కాల్వకట్టలు ఆక్రమణకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాగులవంచలో ఎస్బిఐ శాఖ, ఆధార్ కేంద్రం, శాఖా గ్రంధాలయాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పామాయిల్ పంటపై రైతులకు అవగాహన కల్పించాలని, లాభదాయక పంటలపై రైతుల దృష్టి మల్లేలా చూడాలని అన్నారు. పామాయిల్ పంట ఎంతో లాభదాయకమని, చీడపీడలు ఉండవని, కోతుల బెడద ఉండదని, మార్కెట్ లో మంచి డిమాండ్ ఉందని కలెక్టర్ అన్నారు. అన్ని ఖర్చులు పోనూ, ఎకరానికి లక్షకు తగ్గకుండా ఆదాయం వస్తుందని, ప్రభుత్వం పంటకు సబ్సిడీ కూడా యిస్తుందని తెలిపారు అంతేకాకుండా సాగునీటి సరఫరా సమర్ధవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాల్వ ద్వారా నీరు ఆయకట్టు చివరి ప్రాంతాలకు చేరకుండా ఎగువ ప్రాంతాల్లోని రైతులు మోటర్లు, పంప్‌సెట్లు ఉపయోగించి నీటిని వినియోగిస్తున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎవరూ అందోళన పడవద్దని సూచించారు. సాగునీటి సరఫరా పద్ధతులు మెరుగు పరిచేందుకు తగిన చర్యలు చేపడుతామని కలెక్టర్ రైతులకు భరోసా కల్పించారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలని, ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చూడాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సాగునీటిని పర్యవేక్షణ చేయాలని, సాగు నీరు ఎక్కడ దారి మల్లకుండా చూడాలన్నారు. లస్కర్ లందరూ కాల్వపై అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ చంద్ర, ఇరిగేషన్ ఇఇ రామకృష్ణ, ఏఇ లు మహేష్, సురేష్, సందీప్, ట్రాన్స్కొ ఏఇ ఉమామహేశ్వరి, మండల తహసీల్దార్ కూరపాటి ఆనంతరాజు, వ్యవసాయ అధికారి మానస ,ఏఇఓ కల్యాణి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# మాదిగలను మోసం చేసిన నంబర్ వన్ మోసగాడు రేవంత్ రెడ్డి

**- మాదిగల వలన గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు పడుతుంది**

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఐదు వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ, అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ఇంచార్జి నూకల నాగేశ్వరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి. మొదటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టిన మాదిగ జాతిని మోసం చేసిన మోసగాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి నేడు దాన్ని విస్మరించి దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి మాలలకు ఒత్తసు పలికిన సందర్భంగా ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలని డిమాండ్ చేస్తున్నము లేనిపక్షంలో మాదిగల ఆగ్రాహనికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తు చేస్తున్నాము. కార్యక్రమంలో మండల ఇంచార్జి లంజపల్లి భద్రం మాదిగ, ఎం. ఎస్. పి. మండల అధికార ప్రతినిధి కట్టకూరు సురేష్ మాదిగ, పాతకోటి సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

మధిర మార్చి 15 ప్రభాతవార్త:



మధిర మండలంలోని మహదేవపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఆగమన వైదిక శాస్త్రోక్తంగా నిర్వహించారు . తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులచే రాత్రి నిర్వహించిన ఈ వైదిక కార్యక్రమానికి గ్రామం తో పాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ కళ్యాణ అనంతరం మహా అన్నప్రసాదాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా ఈ మహా అన్నప్రసాదాన్ని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ విధానములో పండించిన పంటలతో ఎటువంటి రసాయనాలు వాడకుండా సహజమైన గవ్య పదార్థాలను మాత్రమే ఉపయోగించి పండించబడిన మన దేశానికి చెందిన పురాతనమైన సామలు, చిట్టి ముత్యాలు, దూదేశ్వర్, జమ్ము తావి, నవరా వంటి వరి బియ్యలతో చేసిన అన్నము పాయసం, చిత్రాన్నాలు దేశవాళీ , కూరగాయలు ఆకుకూరలు, పప్పు దినుసులు, పసుపు, కారము, ఎద్దు గానుగ నూనెలతో చేస్తున్న వివిధ బోజ్యపదార్థాలు భక్తులకు పలు రకాలుగా అన్న ప్రసాదంగా అందించడం జరిగింది. గ్రామానికి చెందిన పుత్నుబాక పురుషోత్తమరావు ,రామ సీతమ్మ వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ విధానములో పండించిన పదార్థాలతో వంటకాలను పెట్టడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.




# పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు చేయాలి: టియుసిఐ

చింతకాని ప్రభాతవార్త మార్చి 15 :



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే మంజూచేయాలనీ, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల వేతనాలు ఒకటో తేదీనే ఇవ్వాలని చింతకాని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని టియుసిఐ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చింతకాని తాసిల్దాదారు అందజేయటం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో అప్పారావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులకు నాలుగైదు నెలల నుంచి వేతనాలు అందించకపోగా కార్మికుల పైన పని భారం పెంచి కార్మికులను వెట్టి చాకిరి చేపిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేసి మల్టీ పర్పస్ విధానం రద్దు గ్రామపంచాయతీ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలన్నారు పిఎఫ్ ,ఈఎస్ఐ వంటి సౌకర్యం కల్పించాలి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కార్మికుల అక్రమ తొలిగింపులు అధికారుల వేధింపులు నిలిపివేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ కు స్పెషల్ స్టేటస్ కల్పించాలనీ వారు తెలిపారు పంచాయతీ అసిస్టెంట్గా నామకరణం చేయాలనీ. రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షలు ఇవ్వాలన్నారు .ఆదివారం పండగ సెలవులు జాతీయ అంతర్జాతీయ సెలవులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్మిక వర్గంతో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ల యునియన్ చింతకాని మండల అధ్యక్షులు సూర్య ప్రకాష్ ,కొండల్, రమేష్, తేజ, కమల, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నిరవదిక దీక్షకు బిజెపి సంఘీభావం

చింతకాని ప్రభాత వార్త మార్చి 15:

రాష్ట్రంలో మాదిగలను చిన్న చూపు చూస్తూ కేంద్ర ప్రభుత్వం వర్గీకరణకు సానుకూలంగా సుప్రీంకోర్టు ద్వారా తీర్పు వచ్చినా కూడా ఆర్డినెన్స్ తెచ్చి ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తున్నటువంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి హెచ్చరించారు గ్రూప్ 1, గ్రూప్ 2 ,గ్రూప్ 3 ఫలితాలను విడుదల చేయొద్దని గత ఐదు రోజులుగా ఎమ్మెస్సార్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహారక దీక్షకు బిజెపి పార్టీ శనివారం మద్దతు సంఘీభావం తెలిపింది ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కొద్ది కాలం పాటు వాయిదా వేయాలని... వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలి అని మాదిగ ,ఉప కులాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ మండల తహసిల్దార్ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, మండల అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ , మండల ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ మాదిగ , దక్కల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అంతాటి రమేష్, బిజెపి మండల నాయకులు కోరిపల్లి శ్రీను చిన్నారి నాగ చారి, గోదా మంగయ్య, సత్తెనపల్లి గోపి, చింతాల కృష్ణ,మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు చాట్ల కోటేశ్వరరావు, మహేష్, అభినవ్, రాజశేఖర్, కిరణ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ నడిబొడ్డులో 100 పడకల ఆసుపత్రి

**-ఏడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఏజెన్సీ ప్రజలు**
**-చరిత్రలో నిలవనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**
**-70 వేల మందికి అందనున్న వైద్య సదుపాయం**
**-నేడు పొంగులేటిచే శంకుస్థాపన**

**ఇల్లందు, మార్చి 15, ప్రభాతవార్త:**



సిద్ధంగా ఉన్న శిలాఫలకం

స్వాతంత్రాన్ని పొందిన అనంతరం కూడా ఏజెన్సీ వాసులకు సరైన వైద్యం అందరిని ద్రాక్షగా మిగిలింది. ముఖ్యంగా వర్షాకాల సమయంలో గుండాల లాంటి మారుమూల ప్రాంతాల నుండి అత్యవసర వైద్యం కోసం వందల కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి న దుస్థితి. వర్షాకాల సమయంలో వాగులు, వంకలు దాటుతున్న క్రమంలో అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్న పరిస్థితులు ఉన్నాయి.. అయినా పాలకపక్షాలు ఏజెన్సీ ప్రజలను చాలా చిన్నచూపు చూశాయని చెప్పవచ్చు ..కార్పొరేట్ ఆసుపత్రులకు ప్రభుత్వ నిధులను దారాదత్తం చేసిన ప్రభుత్వాలకు ఏజెన్సీ లో ఓ పెద్ద ఆసుపత్రిని కట్టాలని ఎన్నడూ దయ కలగలేదు.. దీంతో అనాదిగా స్థానిక వైద్యంపై ఆధారపడి అనేక కష్టాలు చవి చూడాల్సి వచ్చింది. ఆ ర్థి క ం గా వెసులుబాటు లేని ఏజెన్సీ ప్రజలు నాటు వైద్యాన్ని సైతం నమ్మి తనువు



ఎమ్మెల్యే కోరం

చాలించిన ఘటనలు అనేకం.. దాదాపు ఏడు దశాబ్దాలుగా సరైన వైద్యం కోసం ఏజెన్సీ ఆదివాసి, గిరిజన బిడ్డలు కన్న కలలు త్వరలో సాకారం కానున్నాయి. కనీస వైద్యం కాదు. ఏకంగా కార్పొరేట్ స్థాయిలో వైద్యానికి ప్రభుత్వం నడుం బిగించింది.

ఇల్లందు పట్టణ నడిబొడ్డులో ఎమ్మెల్యే కోరం కనకయ్య సారథ్యంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంది. దీంతో పెద్ద రోగం వస్తే ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, హైదరాబాదు లాంటి వివిధ సుదూర ప్రాంతాలకు వెళ్లి లక్షలు వెచ్చించాల్సి న అవసరం లేకుండా పోనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీనియర్ నాయకుడు, ఆదివాసి బిడ్డ స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య అడవి బిడ్డల ఆరోగ్య కష్టాలను తీర్చేందుకు నడుంబిగించాడు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో మమేకమై జీవిస్తున్న ఆయన పేదల ఆరోగ్య సమస్యలను దగ్గరగా చూసిన అనుభవం ఉంది. అందుకే నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో పట్టణంలోని జెకె కాలనీ వద్ద నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. శిథిలమైపోతున్న సింగరేణి క్వార్టర్ ల స్థానంలో ఆసుపత్రి నిర్మాణానికి సంకల్పించాడు. దీంతో రానున్న కాలంలో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి రానుండగా ఆసుపత్రి ఏర్పాటు పట్ల ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

**-37.50 కోట్ల రూపాయలతో నిర్మాణం**

వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఐదు ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఆస్పత్రి కి రూ.37.50 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆస్పత్రి ఏర్పాటయితే సుమారు 40 మంది వివిధ వైద్య నిపుణులు, సుమారు 50 మంది ఆస్పత్రి సిబ్బంది, వివిధ రకాల సేవలకు అనేకమంది పనిచేయనున్నారు. వ్యాధులకు సంబంధించి అనేక రకాల అత్యాధునిక వైద్య పరీక్షల పరికరాలు సమకూరనున్నాయి. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న ముఖ్యమైన రోగాలకు సంబంధించిన గైనకాలజిస్ట్, ఆర్థో, జనరల్ సర్జన్, ఈ ఎన్ టి, డెంటల్ ,పీడియాట్రిక్ తదితర సంబంధించి వైద్యులు అందుబాటులోకి రానున్నారు.

**-నేడు శంకుస్థాపన చేయనున్న మంత్రి పొంగులేటి**

పట్టణంలో నిర్మించనున్న 100 పడకల పేదల ఆసుపత్రికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యలు నేడు శంకుస్థాపన చేయనున్నారు. ఏ ఆస్పత్రి ఏర్పాటు ద్వారా ఇల్లందు, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి, కారేపల్లి మండలాల్లోని సుమారు 70,000 మంది ప్రజలకు వైద్య సౌలభ్యం కలగనుంది. ఆసుపత్రి భవన నిర్మాణం సకాలంలో పూర్తయి, ప్రారంభానికి నోచుకుంటే ఇల్లందు నియోజకవర్గ చరిత్రలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.



**- ఆ స ు ప త్రి ఏర్పాటుతో అన్ని వర్గాలకు మేలు**
**-గోడిసెల రఘుపతిరావు, ఇల్లందు టౌన్.**

వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఇల్లందుతోపాటు చుట్టుపక్కల మండలాల పేదలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది. అనేక సంవత్స రాలుగా పేదలకు వైద్యం అందక చాలా ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి అభినందనీయం.



**-రోగుల కష్టాలు తీరుతాయి**
**-నేలవెల్లి నరసింహారావు, సుభాష్ నగర్, ఇల్లందు మండలం.**

పట్టణంలో ఏర్పాటు చేయనున్న 100 పడకల ఆసుపత్రి మూలంగా రోగుల కష్టాలు తీరుతాయి. త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించాలి. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న.

# మసి పూసి...... మాయ చేసిన అధికారులు...

**-కలెక్టర్ ఆదేశాలను సైతం కాలరాస్తున్న యంత్రాంగం**
**-అసంతృప్తి వ్యక్తం చేసిన పార లీగల్ వాలంటర్**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

మండలంలోని అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. సర్పంచుల కాలం చెల్లిపోవడంతో రాష్ట్ర నియమించిన ప్రత్యేక అధికారుల పాల నలో పట్టించుకునే అధికారులు మండల ప్రజలకు కనుచూపుమేర కనబడడం లేదు. దీంతో మండలంలో పని చేస్తున్న అధికారులు కలెక్టర్ ఆదేశాలు సైతం కాలరాస్తూ మసి పూసి మాయ చేసినట్లుగా శుక్రవారం చేసిన పని శనివారంమే పునురావత్తం కావడం గమనార్హం.వివరాల్లోకి వెళితే చంద్రుగొండ మండలం చంద్రుగొండ ప్రధాన



శుక్రవారం పనులు చేపిస్తున్న దృశ్యం



శనివారం అధికారుల పనితనం

కేంద్రమైన బెండల పాడు పోయే రోడ్డు మధ్యలో మిషన్ భగీరథ పైప్లైన్ పగిలి గత రెండు నెలల నుండి వృథాగా నీరు పోవడంతో చుట్టుప్రక్కల ప్రజలు గ్రామపంచాయతీకి తెలపడంతో ఇది మాకు సంబంధం లేదు ఆర్డబ్ల్యూఎస్ వారికి సంబంధం అంటూ ముఖం చాటేయడంతో సంబంధిత అధికారులను నీటిని వృథా కాకుండా మరమ్మతులు చేయాలని మొరపెట్టుకున్న మాది కాదంటే మాది కాదు అంటూ ఒకరిపై మరొకరు చెప్పుకొస్తూ కాలం వెళ్ళీయడంతో గత కొద్ది రోజుల నుండి దంచి కొడుతున్న ఎండలకు నీటి సరఫరా సరిగా లేకపోవడంతో ప్రక్కనే. ఉ న్న పారా లీగల్ వాలంటరీ శుక్రవారం నేరుగా జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి సమస్యను వివరించారు స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు సమస్యను చేరవేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులందరూ హోలీ సంబరాలలో మునిగి తేలాడడం తో అధికారులు ఫోన్లోనే గ్రామంలోని ఉన్న ఓ ప్రైవేట్ వ్యక్తితో పగిలిన పైపులు నుండి నీరు వృథాగా పోకుండా ఆపేందుకు పగిలిన పైపులను తొలగించి మమ అన్నట్లుగా మరోవైపు అమర్చి చేతులు దులుపుకోవడంతో శనివారం ఉదయం అక్కడే మరోచోట పైపు పగిలి నీరు వృథాగా పోవడంతో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన పార లీగల్ వాలంటర్ అవాక్కయి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది స్వయంగా కలెక్టరే స్పందించి సమస్యలు వ రి ష్క రి ం చా ల ని ఆదేశిస్తే ఆపనీలోనే డొల్లతనాన్ని కండ్లకు కట్టినట్లుగా మండల



ప్రజల కనిపిస్తుంది ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని మండుతున్న ఎండల ను దృష్టిలో పెట్టుకొని నీటిని వృథా కాకుండా శాశ్వత మరమ్మతులు చేయించి గ్రామ ప్రజలుకు నీటిని అందియాలని కోరుచున్నారు.

# 108 అంబులెన్స్ లో గర్భిణీ ప్రసవం

**కొత్తగూడెం టౌన్, మార్చి 15 (ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగ్గు తండాకు చెందిన జ్యోతి గర్భిణీకి కోరుట్ల రావడంతో రామవరం లోని మాత ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. రక్త హీనత, అధిక రక్త పోటు కారణం వలన వైద్యులు ఆమెను ఎంజీఎం వరంగల్ కు మెరుగైన వైద్యం కొరకు రిఫర్ చేయగా చుంచుపల్లి 108 సిబ్బంది ఎం.సి.హెచ్ కి చేరుకొని జ్యోతి అనే గర్భిణీ స్త్రీని 108 అంబులెన్స్ లో వరంగల్ తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ అవ్వడంతో అంబులెన్స్ నందు సుఖ ప్రసవం చేయడం జరిగింది. జ్యోతి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని వీరిని మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రిలో చేర్పించినట్లు 108 సిబ్బంది ఈ.ఎం.టీ స్నేహ, పైలెట్ హరిశంకర్ తెలియజేశారు. కుటుంబ సభ్యులు 108 సిబ్బందిని అభినందించారు.

# రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 15 (ప్రభాతవార్త):**



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా రూపకల్పన, ఓటరు జాబితా సంబంధిత ఫారాలు 6,7 మరియు 8 లపై రాజకీయ పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాజకీయ పార్టీ లు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితా పార్టీ జిల్లా ఇంచార్జ్ ధ్రువీకరణ చేసి అందించాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణకు పోలింగ్ బూతులు, ఓటరు జాబితాలో ఏదైనా సమస్యలు ఉంటే సూచించాలని వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో నూతన ఓటరు నమోదు, తప్పుల సవరణ, ఓటర్ తొలగింపు తదితర అంశాలపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన అవసరమని ఆయన తెలిపారు. ఫామ్ 6 దరఖాస్తు ద్వారా నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫామ్ 7 ద్వారా తొలగింపు, అభ్యంతరాలు పై దరఖాస్తు చేసుకోవచ్చని, వచ్చిన దరఖాస్తులను బి ఎల్ వో లు విచారణ చేపట్టి, నోటీసులు జారీ చేసిన తర్వాత మాత్రమే తొలగింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఫామ్ 8 ద్వారా తప్పుల సవరణ, ఫోటో మార్పు, ఓట్ షిఫ్టింగ్ తదితర సేవలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ఫామ్ 6,7 మరియు 8 లలో 19,514 దరఖాస్తులు రాగా అందులో 10944 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని,1,310 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, 7,260 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఓటర్లు నూతన ఓటు హక్కు రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు తదితర సేవలకు ఎక్కడకు తిరిగే అవసరం లేకుండా బిఎల్ఓ యాప్ ద్వారా అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని, రాజకీయ పార్టీ నాయకులకు వచ్చే శనివారం బి ఎల్ ఓ యాప్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా 18 సంవత్స రాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును రిజిస్ట్రేషన్ చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరిండెంట్ ధారా ప్రసాద్, నేషనల్ కాంగ్రెస్, బి ఆర్ యస్ , బిజెపి, సిపిఐ, సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**జిల్లాలో సాగునీటి కి ఇబ్బంది లేదు**

**రైతులు ఆందోళన చెందవద్దు**

**యాసంగి పంటకు నీటి నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్**

**ద్వారా సమీక్షించిన కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 15, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలో వేసిన యాసంగి పంట ఎక్కడా కూడా ఎండి పోకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ యాసంగి పంటకు నీటినిర్వహణపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, నీటిపారుదల శాఖకు సంబంధించి అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారితో సాగునీటి నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశామని, పంట కోతలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా పంట నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో సాగునీటికి ఇబ్బంది లేదని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి గ్రామానికి సాగునీరు ఎప్పుడు వస్తుంది, ఏ పొలాల్లో సమస్య వచ్చే అవకాశం ఉంటుంది, వీటి పరిష్కారానికి రైతులను భాగస్వామ్యం చేసుకుంటూ అవసరమైన చర్యలను గ్రామ కమిటీ సమన్వయంతో తీసుకోవాలని అన్నారు. రైతులకు నీటి షెడ్యూల్ పై సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పంటలు ఎండి పోకుండా గ్రామస్థాయి కమిటీలు పని చేయాలని అన్నారు. ప్రతి మండల తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారి, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని, వీరు కూడా సంయుక్తంగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తూ సాగునీటి సరఫరా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విషయమై వచ్చే వార్తలపై దృష్టి పెట్టాలని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న అన్ని గ్రామాల బృందాలతో మండల తహసిల్దార్ వాట్సాప్ గ్రూపు తయారు చేయాలని, ప్రతి రోజూ నీటి విడుదల షెడ్యూల్ షేర్ చేయాలని అన్నారు. మండలంలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందు నీరు అందేలా చూడాలని అన్నారు. నీటి కాల్వల వద్ద నీటిని బ్లాక్ చేయకుండా చూడాలని, ఎక్కడైనా గేట్ బ్లాక్ చేస్తే వెంటనే పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం మండల స్థాయిలో యాసంగి పంటల సాగుపై రివ్యూ పెట్టుకోవాలని అన్నారు. రైతులకు కాలువల క్రింద సాగునీరు అందుతుందా, బావులు, మోటార్ల ఆధారంగా సాగు చేసుకుంటున్న పంటల పరిస్థితి, ఎండిపోయిన బోర్లకు పక్కన ఇతర బోర్ల నుంచి సాగునీటి సరఫరాకు అవకాశం ఉందా చర్చించు కోవాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ స్థాయిలో రెవెన్యూ డివిజన్ అధికారి నాయకత్వంలో ఏడిలు, ఏసిపి, విద్యుత్ అధికారులు, డీఈ, ఎస్ఈ ఇరిగేషన్ అధికారులు కూడా రివ్యూ చేయాలని, ఆర్డిఓ లకు క్షేత్ర స్థాయి పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకొని వారికి పలు సూచ నలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు డా. పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, నీటిపారుదల శాఖ ఎస్ఇ లు వాసంతి, వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఆనందం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతిబాయి**

**ఖమ్మం విద్యా విభాగం మార్చి15, ప్రభాతవార్త:**



న్యూవిజన్ పాఠశాల వార్షిక క్రీడామహోత్సవాన్ని ఈ శనివారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ.యం.డి. అబాద్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి . బి. కళావతిబాయి , ప్రముఖ గుండె వైద్యనిపుణులు ఎ. ప్రవీణ్ కుమార్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతిబాయి అన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో క్రీడల కోసం కొంత సమయం కేటాయించాలని తెలిపారు. ఈ ఒత్తిడి జీవనంలో ముఖ్యంగా విద్యార్థులు ఆటలకి దూరంగా ఉంటూ మొబైల్ ఫోన్లపై ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారని ఈ అలవాటు మంచిది కాదని విద్యార్థులకు సూచించారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమని మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్. కార్తీక్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి ఏడాది క్రమం తప్పంకుండా ప్రైమరీ, హైస్కూల్, ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులకు వారం రోజుల పాటు స్పోర్ట్స్ మీట్ పేరుతో ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది స్కూల్ ఛాంపియన్ షిఫ్ గా యెల్లో హౌస్ వారు గెలుపొందారు. తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించినాయి. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల అకడామిక్ డైరక్టర్ సి.హెచ్.జి.కె. కార్తీక్, ప్రిన్సిపాల్ యం.డి. అబాద్ అలీ, జె.వి. మైఖల్, సి.హెచ్. మాధవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కులాన్నే కుల వ్యతిరేక అస్త్రంగా మలిచిన మహనీయుడు కాన్షీరాం

**ఖమ్మం మార్చి 15, ప్రభాతవార్త:**



మాన్య శ్రీ కాన్షీరామ్ 91వ జయంతి కార్యక్రమాన్నిబహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఉపేంద్ర సాహు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా కేక్ కటింగ్ నిర్వహించి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షులు ఇరువురు సంయుక్తంగా మాట్లాడుతూ కాన్షీరామ్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, గొప్ప సామాజిక సంస్కర్త, దార్శనికుడు, రాజకీయ వ్యూహకర్త. భారతదేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి, నవభారత రాజకీయ ముఖచిత్రాన్ని మారుస్తూ బహుజనుల కోసం కొత్త బాటను వేశారని అన్నారు. శతాబ్దాలుగా, కులాన్ని ఆధిపత్య వర్గాలు అణచివేత సాధనంగా ఉపయోగించారు. మను వాద వ్యవస్థ ఎల్లపుడు దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన కులాలను రాజకీయంగా, ఆర్థికంగా బానిసలుగా ఉంచేందుకు పనిచేసింది. కానీ కాన్షీరాం మాత్రం పూలేఅంబేద్కర్ మార్గాన్ని అనుసరిస్తూ, అదే కుల వ్యవస్థను ఓ ఆయుధంగా మార్చి, బహుజనుల ఐక్యత ద్వారా మనువాదాన్ని ఎదుర్కొన్నారని, కౌలాలంపూర్, సింగపూర్ లో జరిగిన ప్రపంచ వెనుకబడిన తరగతుల కాన్ఫరెన్స్ లో కాన్షిరాం మాట్లాడుతూ "కులం" అనేది ఒక కత్తి లాంటిది. ఇప్పటివరకు అది ఆదిపత్య వర్గాలకు ఆధిపత్యాన్ని బలపరచే ఆయుధంగా ఉపయోగించబడింది. కానీ నేను దానికి రెండో వైపు పదును పెట్టాను. ఇకపై, అదే కత్తి ఆధిపత్య కుల లబ్ధిదారులకు కూడా ఇబ్బంది కలిగించగలదు!" అన్నారని, కులలాలను సమీకరించి కులరాహిత బహుజన సమాజాన్ని తయారు చేశారు. అగ్రవర్ణ పార్టీలు మాత్రమే రాజకీయాలను నియంత్రించాలనే అపోహను ఆయన విచ్ఛిన్నం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, జిల్లా సలహాదారులు కర్రీ కృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శిలు బుర్ర ఉపేందర్, దారేల్లి రమేష్, నాయకులు గంధం వంశీ, ఆదూరి కోటయ్య, మట్టే నాగేశ్వరరావు, రమేష్ ప్రవీణ్, కృపాకర్, బంక వీరభద్రం, వీరు సాహు, రాజశేఖర్, సత్యనారాయణ, కిరణ్, నరసింహారావు బి.లలిత, నర్సమ్మ, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# స్మశాన వాటికపై అధికారుల ప్రత్యేక దృష్టి

**పరిశీలించిన మున్సిపల్ కమిషనర్**

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 15 ప్రభాతవార్త**

కాలవొడ్డులోని స్మశాన వాటికను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధికారులతో పరిశీలించి, అక్కడికి వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాన్ని సమీక్షి ంచించారు. స్మశాన వాటికలో తాగునీరు, కూర్చోవడానికి చైర్లు, వెలుతురు, శుభ్రత వంటి అవసరమైన వసతుల కొరత ఉంటే వాటిని తక్షణమే అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశిం చారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, అవసరమైన సౌకర్యాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# బలంతుల పెద్ద నాగయ్యకు విప్లవం నివాళులు



**రఘునాథపాలెం మార్చి 15 ప్రభాతవార్త**

రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామ నాయకుడు బలంతుల పెద్ద నాగయ్య మొదటి వర్ధంతి శనివారం జరపడం జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ మాట్లాడుతూ.. మొదటి నుంచి కమ్యూనిస్టు భావాజాలం తో ఉన్నటువంటి కుటుంబం ఆ కుటుంబంలో నుంచి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గ్రామాల్లో చేసినటువంటి ఉద్యమాలలో ఆకర్షితుడై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరడం జరిగింది. అప్పటినుంచి అనేక ఉద్యమాలలో తన అనుభవాలను తన సూచనలను చేయడం జరిగింది వృద్ధాప్యంలో కూడా పార్టీ కోసం కమిట్మెంట్ ఉన్న కామ్రేడ్ రైతు ఉద్యమాలలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కామ్రేడ్ ఆ కామ్రేడ్ లేకపోవడం ఈ గ్రామానికి మరియు సిపిఐ ఎంఎల్ మాస్ అండ్ పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మేక రామనాథం ధరావతు లక్ష్మణ్ మండల నాయకులు కేలోత్ ఎంకన్న కూరాకుల నరసయ్య గుణగంటి వీరబాబు పుప్పాల రామారావు ఆడేపు సత్యం ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రఘునాథపాలెం మండల కార్యదర్శి ఇస్లావత్ రమేష్ గరికల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఇసుక సీజ్ చేసిన తహసీల్దార్

**పినపాక ప్రభాత వార్త, మార్చి 15:**

మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో ఏటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను మండల తాసిల్దార్ అద్దంకి నరేష్ శనివారం సిజ్ చేశారు. బంక్ లో అనుమతి లేకుండా ఇసుక నిల్వ ఉండటాన్ని సోషల్ మీడియాలో తెలుసుకున్న తాసిల్దార్ నరేష్ వెంటనే స్పందించి స్థానిక ఇ బయ్యారం పోలీస్ శాఖ అధికారులతో కలిసి బంకు వద్దకు చేరుకోని అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు పది ట్రక్కులు ఇసుకను సీజ్ చేయడమే కాకుండా ఇసుక తొలడానికి సహకరించిన జేసీబీ ని అదుపులో తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. అనుమతి తీసుకోకుండా నిల్వ చేసిన ఇండియన్ ఆయిల్ బంక్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం తాసిల్దార్ అద్దంకి నరేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణా ఎవరైనా చేపట్టినట్లయితే పోలీస్ రెవెన్యూ పంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఇసుక అవసరమున్నవారు ర్యాంపు నుండి డిడి కట్టి తదుపరి ఇసుక తెచ్చుకోవాలని తహసీల్దార్ సూచించారు. అనుమతి పొందకుండా ఇసుకను తరలించిన వాహనాలను సిజ్ చేయడమే కాకుండా అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్ సమ్మయ్య ,ఆర్ ఐ గణపతి, హెడ్ కానిస్టేబుల్ దిలీప్ కుమార్, సెక్రటరీ చంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.








## మంచినీటి సమస్య పరిష్కరించాలి

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 15:**



మండల పరిధిలోని మనుబోతులపాడు, జి. కొత్తూరు, అమ్మగారిపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న వేములూరు, నాగేశ్వరరావు గుంపు, సంతోష్ గుంపు, మనుబోతులపాడు ఐతయ్య గుంపు, మల్లయ్య గుంపు, జి కొత్తూరు గుండ్లమడుగు, అమ్మగారిపల్లి భీమయ్య గుంపు, గ్రామాల్లో ఉన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు అశ్వాపురం జగదాంబ సెంటర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఎంపీ ఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్ళు అందడం లేదన్నారు. వేసవి కాలంలో ఆదివాసీలు మంచినీటి కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్లు వారి గ్రామాల నుంచే వెళ్తున్నాయని తద్వారా ప్రతీ ఇంటికి మంచినీరు అందించేలా కనెక్షన్లు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ మంచినీటి సమస్య వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొడియం నాగేశ్వరరావు, పవన్ సోడి ధర్మయ్య, పద్దం లక్ష్మయ్య, బద్రి, కారం భీమయ్య, మడకం సీత, కణీతి సీత, వంజం వెంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దండమూడి రాంబాబుకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి15ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్గా పనిచేసి మందమర్రి ఏరియాకు ఏజెంట్గా పదోన్నతిపై వెళ్తున్న దండమూడి రాంబాబును ఏరియా హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచి ఉపాధ్యాక్షురాలు కొడిపల్లిశ్రీలత, సెక్రటరీ రమేష్బాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అందరికి మేలు చేసేలా నిర్ణయాలు

**- మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశంలో**

**ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి15ః**

సింగరేణి సంస్థ యాజమాన్యం అందరికి మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటుదని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంతో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ తీసుకునే నిర్ణయాలపైన అవగాహన లేనివారు తొలుత వ్యతిరేకిస్తారని కానీ కాల అనుగుణంగా అవన్ని మనల్ని కాపాడుతాయని అన్నారు. యాజమాన్యంకు కార్మిక సంఘాలకు మధ్య మంచి సంబంధాలు ఉంటే సమన్వయంతో పని చేస్తే కోల్ ఉత్పత్తి నిరాటంకంగా జరుగుతుందని అన్నారు. ఏరియాలో షావెల్స్. డంపర్లు అందుబాటులో ఉన్నాయని, కొత్తగా 9 డంపర్లు, 9 డోజర్ల కొరకు ప్రోక్యూర్మెంట్ ప్రాసెస్ జరుగుతుందన్నారు. తొలుత ఏరియా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రతినిధులు యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చిన పలు అంశాలపైన సుధీర్ఘంగా చర్చజరిపినట్లు ఆ అంశాలకు తగు ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులకు జీఎం దుర్గం రామచందర్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు లక్ష్మీపతిగౌడ్, డి. వెంకటేశ్వర్లు, డి. శ్యాంసుందర్, ఆర్. శ్రీనివాస్, ఎస్. రమేష్, కె. వెంకట్రావు, ఎం. అనురాధ, డాక్టర్ శేషిగిరిరావు, వెంకటరామారావు, మధన్నాయక్, బి. వెంకటేశ్వర్లు, మధు సుదన్, శోభన్బాబు, కె. శ్రీనివాస్, వి. రామేశ్వరరావు, ఏరియా ఏఐటీయూసి బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్, రామనర్సయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియాలో పని వేళలు మార్చాలి

**-యాజమాన్యం సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం**

**-సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు అండ్ ఆవుట్సోర్సింగ్ లేబర్ యూనియన్( ఐఎన్టీయూసీ) ఏరియా అధ్యక్షులు వెలగపల్లి జాన్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి15ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు అండ్ ఆవుట్సోర్సింగ్ లేబర్ యూనియన్( ఐఎన్టీయూసీ) ఏరియా అధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన శనివారం మణుగూరులోని ఆ యూనియన్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల కల్లా 45 సెంటీగ్రెడ్ల ఉష్ణోగ్రతలు నమోదు ఆవుతున్నాయని, ముఖ్యంగా ప్రైవేట్ కార్మికులకు వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. ప్రత్యేకంగా కార్మికుల పని వేళల్లో వడ దెబ్బ తగలకుండా వేసవి జాగ్రత్తలు చేపట్టాలని, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. యాజమాన్యం ఏరియాలో ప్రైవేట్ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం పర్మినెంట్ కార్మికులతోపాటు ఓబీ కంపెనీలో పని చేసే కార్మికులకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గనిలో ప్రమాదాల నివారణకు దుమ్ము, దూళి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పి. వీరభద్రం, బి. రాజలింగు, పి. నారాయణ, సతీష్. కోటేశ్వరరావు, లోకేష్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి14 ః**



జనం కోసం మనం స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పినపాక మండలం బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్య వైద్య ఖర్చుల కోసం రూ. 1వేలు ఆర్థిక సహాయం అందజేసినట్లు శనివార సంస్థ నిర్వహకులు గూడూరు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సానికొమ్ము శేషిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత విద్యార్థికి ఆసరాగా నిలిచినా ఆదివాసి నాయకులు

**పినపాక ప్రభాత వార్త, మార్చి 15:**



తల్లి, తండ్రి తో పాటు తోబుట్టును సైతం కోల్పోయి అనాధగా మిగిలిన బ్రమరాజుపల్లి గ్రామానికి చెందిన బాధిత విద్యార్థి కొమరం లాస్య శ్రీ కి ఆదివాసీ నాయకులు ఆసరాగా నిలిచారు. గతంలో తల్లి తన అక్కను కోల్పోయిన లాస్యశ్రీ గత కొద్ది రోజులు క్రితం తన తండ్రి ని కోల్పోగా తన తాతయ్య తన తాతయ్య నాన్నమ్మ ల దగ్గర ఉంటూ తండ్రి దశదినకర్మలను చేయలేని దుస్థితిలో ఉండగా పలువురు బాధిత విద్యార్థికి అండగా నిలిచారు. ఈ సందర్భంలో జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు గోగ్గల రామకృష్ణ దొర, కొమరం శ్రీను, సారయ్య బాధిత విద్యార్థిని కలిసి పరామర్శించి దశదినకర్మల నిమిత్తం బియ్యం నిత్యావసర వస్తువులను అందజేశారు. భవిష్యత్తులో విద్యార్థి కి ఏ అవసరం వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## 18న కె.యు.లో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు

- పి.డి.ఎస్.యు. ఖమ్మం డివిజన్ నాయకులు అశోక్
- కరపత్రాలు ఆవిష్కరణ

కామేపల్లి, మార్చి 15 ప్రభాత వార్త:



కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయి దాను వ్యతిరేకిస్తూ పి.డి. ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో ఈ నెల 18న "యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు" నిర్వహిస్తు న్నట్లు పి.డి.ఎస్.యు. ఖమ్మం డివిజన్ నాయకులు అశోక్ తెలిపారు. కామేపల్లి మండలం ముచ్చర్ల లో పి డి ఎస్ యూ కార్యవర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో యు.జీ.సి. నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన గుప్పెట్లోకి తీసుకొని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయాల స్వయం ప్రతి పత్తిని, వైస్ ఛాన్సలర్ ల ని యామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాసే యూ జీసీ నూతన ముసాయిదాను రద్దు చేస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో పి.డి.ఎస్.యు నాయకులు ఉపేందర్, వంశీ, నరేందర్, రాజేష్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వీరభద్రస్వామి కళ్యాణం

కారేపల్లి, మార్చి15 ప్రభాతవార్త:



కోరిన కోరికలు తీర్చి భక్తుల కొంగు బంగారం గా పూజలు అందుకుంటున్న వీరభద్ర స్వామి సమేత భద్రకాళి స్వామి కళ్యాణం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో కొలువై ఉన్న వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవారు మహాశివ కళ్యాణం ఆలయ ధర్మకర్త మూతి వీరభద్ర, పూజారి ముద్దోజు అశోక్ చారి ఆధ్వర్యంలో అశేష భక్త జన సందోహం నడుమ అంగరంగ వైభవంగా చేపట్టారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళల పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం గణపతి పూజ, కలశ స్థాపన, అఖండ దీపం, రాత్రి 7 గంటలకు వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ వేలాది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ క్రతువు నిర్వహించే అర్చకులు జరిగే ఘట్టాన్ని వివరిస్తూ కళ్యాణాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణ మహోత్సవ మహా పర్వదినం నాడు మహాదేవుని పంచామృతాభిషేకం జరిపించి భగవత్ కైంకర్యములలో పాల్గొని శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం తిలకించి స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు.



## పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా: స్వరూప

ఇల్లందు టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలుగా రెండవసారి తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని గాలిపల్లి స్వరూప తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న లకు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ముఖ్య నాయకులు సైదులు, జాఫర్, సుదర్శన్ కోరి, మడుగు సాంబమూర్తి, సూర్యం, శ్రీనివాస్ ,కిషోర్ లకు ధన్యవాదాలు అన్నారు. తనకు ఇచ్చిన ఈ పదవిని సద్వినియోగం చేసుకుంటానన్నారు. పట్టణంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి

ఇల్లందుఅర్బన్, మార్చి 15, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఐటిఐ కాలేజీ శంకుస్థాపనకు నేడు రానున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఉల్లింగ సతీష్ పార్టీ శ్రేణులను, ప్రజలను కోరారు. వంద పడకల ఆసుపత్రికి రూ.37.50 కోట్లు, ఐటిఐ కాలేజీ కోసం రూ.11.50 కోట్లతో భవనాలను నిర్మించనున్నారు. పట్టణంలోని జెకె కాలనీలో ఉదయం 8 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ పాఠశాలగా ముత్తారపుకట్ట..

ఇల్లందు టౌన్, మార్చి 15, ప్రభాతవార్త:



మండలంలోని ముత్తారు కట్ట పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికైనందుకు హెచ్.ఎం కబ్బాకుల రవి, ఉపాధ్యాయులు అరెం రవికుమార్ లకు ఎంఈఓ టి వి ఆర్ ఎం స్వామి అభినందనలు తెలిపారు. శనివారం ముత్తారపుకట్ట పాఠశాలను మండల విద్యాశాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్ణయించిన ఏడు అంశాలను పరిగణలోకి తీసుకొని ఉత్తమ పాఠశాలగా ఎంపీపీఎస్ ముత్తారపు కట్ట పాఠశాలను ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాస్థాయి ఎంపిక కోసం అధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లలిత, వివిధ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఆర్పీలు తదితరులు ఉన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బోయ వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం చట్టావిరుద్ధం

- ఏ.ఎస్.పి డిమాండ్

గుండాల, మార్చి 15 ప్రభాతవార్త:



బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం చట్ట విరుద్ధమని శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణ బాబు అన్నారు. ఇటీవల మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ బోయ. వాల్మీకి కులాను ఎస్ టి జాబితాలో చేర్చండి అని పార్లమెంట్ లో వాదించడం అసలైన ఆదివాసీలను అంతం చేయడమే లక్ష్యం గా బీజేపీ నాయకత్వం పూనుకుందన్నారు. ఓటు జమ రాజకీయాలే తప్ప ఆయా రిజర్వేషన్ల ఏమాత్రం పకడ్బందీగా అమలు చేస్తున్నాం అనే సోయి లేదు కాని ఎవరిని పడితే వారిని ఎస్టి జాబితాలో కలపండి అని మాట్లాడటం ఏమాత్రం సబబు కాదన్నారు. గతంలో కాంగ్రెస్ ఇటువంటి దిక్కుమాలిన పని చేయడం కారణంగా ఇంకా ఆదివాసి సమాజం కోలుకోలేని స్థితిలో ఉంది. ఇప్పుడు బీజేపీ ఇదే దరిద్రానికి తావు ఇవ్వాలనుకోవడం మా ఆదిమా సమాజాన్ని అంతం చేయడమే. గతంలో కూడా బిఆర్ఎస్ చల్లప్ప కమిషన్ పేరుతో కలపాలని ప్రయత్నం చేసిందన్నారు ఇటువంటి పనికిమాలిన ఆలోచనలు మానుకోకపోతే భవిష్యత్ తిరుగుబాటు ఎదురుకొక తప్పదు అని హెచ్చరించారు. ఆదివాసీలను తుంగలోకి తొక్కుతున్న పార్టీల ను ఏజెన్సీ లో బహిష్కరించే రోజు వస్తుందని అన్నారు. ఆదివాసి ఓట్లతో గెలిచి ఆదివాసి ప్రాంత ఎమ్మెల్యేలు మాట్లాడకపోవడం సిగ్గుచేటు ఏజెన్సీ లోకి విచ్చలవిడిగా వలస వాదులు వస్తుంటే ఒక్క చట్టం అమలు పరచలేదు. అది పోను తిరిగి వలస వాదులకే మద్దతు పలికే పాలకులు తయారు అయ్యి మమ్ములను ఆగం చేయాలనీ చుస్తే మీ ఢిల్లీ గద్దమీద మీ అగ్రహారం లో లాడాయ్ చేస్తాం అని హెచ్చరించారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

ఇల్లందు, మార్చి 15, ప్రభాతవార్త:



ఇల్లందులో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మాజీ వైస్ ఎంపీపీ మండల రాము తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉదయం ఎనిమిది గంటలకు మండలంలోని పూబల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. ఉదయం 8:30 గంటలకు జెకె కాలనీ వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణం, 9 గంటలకు బోయి తండాలో బిటి రోడ్డు, 9:30 గంటలకు రొంపేడులో బిటి రోడ్డు, 10 గంటలకు కోటిలింగాలలో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పేద వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆర్ఐ లక్ష్మణ్ నాయక్‌కు ఆత్మీయ వీడ్కోలు

బోనకల్, ప్రభాతవార్త :



ఉద్యోగ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందని తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎస్ ఐ కడగండ్ల మధుబాబు, ఎంఈఓ దామాల పుల్లయ్య అన్నారు. బదిలీపై వెళ్తున్న గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్ కు శనివారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని, తన నాలుగున్నర సంవత్సరాల కాలంలో వివాద రహితుడిగా, కార్య దక్షుడిగా లక్ష్మణ్ అంకితభావంతో తన వృత్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఆదర్శనీయమన్నారు. సన్మాన గ్రహీత లక్ష్మణ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ మెరుగైన, వేగవంతమైన సేవలు అందించే ప్రయత్నం చేశానని తెలిపారు. అనంతరం లక్ష్మణ్ దంపతులను రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ విద్యాశాఖ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సీనియర్ పాత్రికేయులు, డీలర్లు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పాత్రికేయులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రేషన్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగు నీరు వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

ముదిగొండ ప్రభాతవార్త మార్చి15:



సాగునీరు వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో పర్యటించి, చెరువు ను, కాల్వను, పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రైతులతో ఏ ఏ పంటలు, నీరు అందుతున్నది, కోతలకు సమయం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయి కమిటీ అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. సాగునీరు వృధా కాకుండా చూడాలని, ఒక్క ఎకరా పంట ఎండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి, డిప్యూటీ తాసిల్దార్, ఎం.పి.ఓ. వాల్మీకి కిషోర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, కమలాపురం కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ నాయకులు వల్లూరి భద్రారెడ్డి, అవసాని వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఏకులపోతమ్మను దర్శించుకున్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జి

దమ్మపేట, మార్చి 15 ప్రభాతవార్త:



మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఏకులపోతమ్మ తల్లిని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర శనివారం దర్శించుకున్నారు. ఏకులపోతమ్మ తల్లి తిరునాళ్ళ మహోత్సవం వైభవంగా జరుగుతున్న నేపధ్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. కాగా అమ్మవారిని దర్శించుకొన్న స్వామిదొరను ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, నార్లపాటి శ్రీనివాసరావు, దొడ్డ భాస్కరరావు, బాల శ్రీనివాసరావు, ములకలపాటి ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు దొడ్డ రమేష్, బాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రాము, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుని పర్యటన విజయవంతం చేయాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:



జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ఈనెల 17,18 తేదీల్లో జిల్లాలో పర్యటిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఎ బి రాహుల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా 17వ తేదీ సోమవారం చంద్రుగొండలోని సీతాయిగూడెం ప్రాజెక్టును సందర్శిస్తారని అనంతరం చంద్రుకుంటలో గిరిజనులకు సంబంధించిన పోడు పట్టా భూములను పరిశీలించి గిరిజన రైతులతో సమావేశమౌతారని తెలిపారు. సాయంత్రం పెదవాగు ప్రాజెక్టును సందర్శించి అశ్వారావుపేటలో రాత్రి బస చేస్తారని, 18న అశ్వారావుపేట మండలంలోని పండువారిగూడెం, గాండ్లగూడెం, కావిడగుండ్ల గ్రామాల్లో వివిధ గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శిస్తారని తెలిపారు. కావున సంబంధిత తహశీల్దార్‌లు, ఇరిగేషన్ అధికారులు, ఐటిడిఎ అధికారులు తప్పనిసరిగా ఈ పర్యటనలో పాల్గొని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుల పర్యటనను విజయవంతం చేయాలని పిఓ కోరారు.

## జబర్దస్త్ టివిషో ఆర్టిస్ట్‌లను అభినందించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మార్చి 15 ప్రభాతవార్త:



మండలంలో జరుగుతున్న జాతర వేడుకలకు హాజరైన జబర్దస్త్ టివిషో ఆర్టిస్ట్‌లను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ అభినందించి జ్ఞాపికలు అందజేశారు. మండల పరిధిలోని నాచారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మినర్సింహ జగదాంబ సమేత జయలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. తిరునాళ్ళ నేపధ్యంలో ఈవెంట్ చేయడానికి జబర్దస్త్ షో నటులు రావడంతో వారిని ఆలయ కమిటి ఘనస్వాగతం పలికింది. ఈ క్రమంలో ఆలయ కమిటీ ద్వారా రూపొందించిన జ్ఞాపికలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వారికి అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన యుగంధర్

దమ్మపేట,ఏజెన్సీ, మార్చి 15 ప్రభాతవార్త :



మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కాకా రమేష్ వివాహ వేడుక మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో శనివారం జరిగింది. వివాహ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగంధర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎర్ర వసంతం, కెవి. సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, చిన్న శెట్టి యుగంధర్, గోపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ కుక్కర్ వాడకంపై కొండరెడ్లకు కలెక్టర్ అవగాహన

**- ఎలక్ట్రికల్ కుక్కర్లో స్వయంగా అక్కడ ప్రజలకు చూయించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

దమ్మపేట రూరల్ ,మార్చి 15 ప్రభాతవార్త :



ఎలక్ట్రిక్ కుక్కర్ వాడకంపై గుత్తికోయలకు జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ అవగాహన కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దట్టమైన అటవీ గ్రామమైన పూసుకుంటలో శనివారం రాత్రి జితిష్ వి పాటిల్ పర్యటించారు. కలక్టర్ పర్యటన ఉందని తెలిసి మండల అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పూసుకుంట గ్రామంలో నివసిస్తున్న గుత్తికోయలకు ఎలక్ట్రిక్ కుక్కర్ వాడకంపై అవగాహన కల్పించారు. ఆ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్దకు గ్రామస్తులందరినీ పిలిపించి విద్యుత్ కుక్కర్ వలన కలిగే లాభాలు ,నష్టాలు ,ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా కలెక్టర్ ఎలక్ట్రిక్ కుక్కర్ లో స్వయంగా కలెక్టర్ అన్నం వండి అక్కడ ప్రజలకు ఎలా చేయాలో చూపించారు. దీంతో పలువురు గిరిజనులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు ,అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుని పర్యటన విజయవంతం చేయాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ఈనెల 17,18 తేదీల్లో జిల్లాలో పర్యటిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఎ బి రాహుల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా 17వ తేదీ సోమవారం చంద్రుగొండలోని సీతాయిగూడెం ప్రాజెక్టును సందర్శిస్తారని అనంతరం చంద్రుకుంటలో గిరిజనులకు సంబంధించిన పోడు పట్టా భూములను పరిశీలించి గిరిజన రైతులతో సమావేశమౌతారని తెలిపారు. సాయంత్రం పెదవాగు ప్రాజెక్టును సందర్శించి అశ్వారావుపేటలో రాత్రి బస చేస్తారని, 18న అశ్వారావుపేట మండలంలోని పండువారిగూడెం, గాండ్లగూడెం, కావిడగుండ్ల గ్రామాల్లో వివిధ గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శిస్తారని తెలిపారు. కావున సంబంధిత తహశీల్దార్‌లు, ఇరిగేషన్ అధికారులు, ఐటిడిఎ అధికారులు తప్పనిసరిగా ఈ పర్యటనలో పాల్గొని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుల పర్యటనను విజయవంతం చేయాలని పిఓ కోరారు.

# పంచాయితీల సందర్శన విస్మరించిన ప్రత్యేక అధికారులు

**- కంపు కొడుతున్న పారిశుధ్యం - నీటికి నోచుకోని ప్రకృతి వనాలు**

**- ప్రేక్షక పాత్రలో పంచాయతీ కార్యదర్శులు**

కారేపల్లి మార్చి 15 ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీల మోలిక సదుపాయాలు సమకూర్చే క్రమంలో గత ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులతో డంపింగ్ యార్డ్ పల్లె ప్రకృతి వనాలు వైకుంఠ దామాలు నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు .అయితే వాటి పర్యవేక్షణ బాధ్యత పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవలసి ఉండగా నేడు పూర్తిగా విస్మరించడంతో అనేక గ్రామాల్లో పారిశుద్ధం పడక వేసి దుర్గంధం వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది .ఇటీవల అనేక గ్రామాల్లో వందలాది మంది ప్రజలు వైరల్ జ్వరాలకు గురికావడానికి ఇదే ప్రధాన అంశంగా చెప్పవచ్చు .ప్రస్తుతం ప్రజా ప్రతినిధుల పరిపాలన ముగియడంతో గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించబడ్డ వారు విహారయాత్రల పది రోజులకు ఒకసారి పంచాయతీ సందర్శించి వెళ్లడమే కానీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు .కొంతమంది ప్రత్యేక అధికారులను ఇదేమిటి అని ప్రశ్నిస్తే పంచాయతీలకు నిధులు రావడం లేదని ఎలా పనులు నిర్వహించాలని సమాధానం ఇవ్వడం గమనార్హం .ఉన్న వనరులతోనే స్థానిక సమస్యలు పరిష్కరించే అవకాశాలు ఉన్న సంబంధిత అధికారులు దాటవేత ధోరణి అనుసరించడం ఆశ్చర్యం వేస్తుంది . దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కారేపల్లి మండలంలోని 41 గ్రామపంచాయతీలకు ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఎప్పుడైతే ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిందో అప్పటినుండి గ్రామ పంచాయతీలలో పాలన అస్తవ్యస్తంగా మారింది గ్రామాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న పరిస్థితి నెలకొంది . అనేక పంచాయతీలలో వైకుంఠధామాలు డంపింగ్ యార్డ్ లు ప్రారంభానికి కూడా నోచుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది అసలు కొన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు మాకు తెలియదు అంటూ స్థానికులు తెలుపుతుండటం ఆశ్చర్యం కలిగిస్తుంది ప్రత్యేక అధికారులు తమ గ్రామాలకు వస్తారని, ఏదో అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశించారు కానీ ఎవరో వస్తారని, ఏదో చేస్తారని,ఎదురు చూసి మోసపోకుమా అని ఒక సినీ కవి అన్నట్లు గ్రామాలకు ప్రత్యేక అధికారులు నియమించిన ఎలాంటి ప్రయోజనం చేకూర పోవడంతో, గ్రామంలో పారిశుద్ధం పడకేసింది. హరితహారం మొక్కలు నీళ్లో రామచంద్ర అంటూ నీటి కోసం తపిస్తున్నాయి. మండల పరిధిలోని మాదారం



గ్రామపంచాయతీలో మెగా ప్రకృతి వనం సుమారు ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో 30 వేలకు పైగా మొక్కలు నాటిన నేడు కేవలం నీరు లేక ఎండిపోయి 4 మొక్కలే దర్శనమిస్తున్నాయి. మొక్కల సంరక్షణ కోసం రెండు లక్షలకు పైగా పైపులైనేసి ఏర్పాటు చేసిన నేడు నిరుపయోగంగా మారింది. గుంపెళ్ళగూడెం పంచాయతీ కి సంబంధించి ప్రకృతి వనం మాదారం చెరువు కట్టపై ఏర్పాటు చేశారు నేడు చుట్టూ ఫినిషింగ్ పడిపోవడంతో పాటు మొక్కలు ఎండిపోయి చెట్ల సంరక్షణ కరువైంది ఈ మొక్కల సంరక్షణకు వేలాది రూపాయలు ఖర్చు చేసిన నేడు నిరుపయోగంగా మారింది. ఇకపోతే అనేక గ్రామపంచాయతీలలో చెత్తాచెదారం డంపింగ్ యార్డ్ లో వేయకుండా గ్రామాలకు సమీపంలో ప్రత్యక్షమవడం మనకు కనపడుతుంది. సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నామని గతంలో ఎంతో అట్టహాసంగా అనేక పంచాయతీలలో పనులు ప్రారంభించిన నేడు ఏ పంచాయతీలోనూ వినియోగించడం లేదు. ఇక గ్రామాలలో ఎవరికైనా ధృవీకరణ పత్రాలు కావాలంటే గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి చూస్తే, అధికారి కనిపించక, ఎవరితో మొర పెట్టుకోవాలో తెలియక, ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిందని, వారి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిందని చాలా గ్రామాల్లో ప్రజలకు తెలియకపోవడం, ఆ దిశగా అధికారులు అవగాహన కల్పించకపోవడం విచారకరం. ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన తాను సెలవులో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా మండల అధికారులు జోక్యం చేసుకొని గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డ్ లను వినియోగించడంతోపాటు హరితహారం మొక్కలకు నీరు పెట్టడం పారిశుధ్యాన్ని ప్రతిరోజు తొలగించే క్రమంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## ఊటుకూరు గ్రామాన్ని సందర్శించిన ట్రాన్స్ కో ఏడిఈ

కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామా న్ని కొత్త లింగాల ట్రాన్స్ కో ఏ డి ఈ వై వి.ఆనంద్ కుమార్ శనివారం సంద ర్శించారు.ఈ సందర్భంగా రైతులతో మా ట్లాడారు.లో వోల్టేజీ, ఓవర్ లోడ్ వంటి సమస్యలను అడిగి తెలుసుకోగా విద్యుత్ విషయంలో ఎటువంటి సమస్యలు లేవని రైతులు తెలియజేసినట్లు తెలిపారు.జంపర్ల వలన కూడా ఎటువంటి ఇబ్బంది లేదని రైతులు తెలియజేసినట్లు ఏ డి ఈ ఆనంద్ కుమార్, ఏ ఈ ఎన్.శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో లైన్ ఇన్స్పెక్టర్ జి.రమేష్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, ఏ ఎల్ ఎం బి.నాగేశ్వరరావు , రైతులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :



కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురం లో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మేదర శ్రీనివాస్ కుమార్తె మేదర అంకిత పెళ్లి వేడుకలో బిఆర్ఎస్ నాయకు లు శనివారం పాల్గొన్నారు. మండల పార్టీ మాజీ అధ్యక్షు లు అంతోటి అచ్చయ్య, మం డల నాయకులు మూడు కృష్ణ ప్రసాద్,మాజీ వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి రాజు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షు లు కన్నమాల రాంబాబు, మండల నాయకులు ముత్య బోయిన రామ్మూర్తి,చిప్పలపల్లి శ్రీనివాసరావు,ఆదూరి ప్రసాద్ పి.మధు,చందు,సాయి తది తరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## కామేపల్లి నుండి దీక్ష శిబిరానికి భారీగా తరలి వెళ్లిన భీమ్ అభిమానులు, స్వేరోస్

కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:



నేలకొండపల్లిలో బౌద్ధ స్తూపం వద్ద నిర్వహిస్తున్న భీమ్ దీక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి కామేపల్లి మండలం నుండి భీమ్ దీక్ష అభిమానులు స్వేరోస్ శనివారం భారీగా తరలి వెళ్లారు.కార్లలో చిప్పలపల్లి శ్రీనివాసరావు,ఆదూరి ప్రసాద్ , బంక రాజశేఖర్, బంక వెంకట్ నారాయణ, పాలెం మధు, పింగళి రామ్మూర్తి ,పింగళి శ్రీను, ఉప్పరి సూర్యనారాయణ, గోపి సత్యనారాయణ,వంగూరు గోపాలరావు తదితరులు తరలి వెళ్లి రిటైర్డ్ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి దీక్షలో పాల్గొన్నారు. కాగా దీక్షకు తరలివచ్చిన కామేపల్లి మండల భీమ్ అభిమానులు, స్వేరోస్ ను, చిప్పలపల్లి శ్రీనివాసరావు ను ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ అభినందించారు.



## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

కామేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కొత్త లింగాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలు శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఎంఆర్పియస్ నాయకులు మాట్లాడుతూ .. గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఫలితాలను విడుదల చేసిన వాటికి సంబంధించి అపాయింట్మెంట్ అర్డర్లను వెంటనే నిలిపి వేయాలని, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టే క్రమంలో సవరణ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, నియోజకవర్గ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్, మండల నాయకులు గుండ్ల ఆనందరావు, సుందర్ రావు, పగిడిపల్లి కాటయ్య, ముక్కాలం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట

సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలంలోని జలగం వెంగళరావు కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో ఉత్పత్తి అయ్యే బొగ్గు ద్వారా కృష్టారం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను హైదరాబాదులోని సింగరేణి సి ఎం డి బలరాం నాయక్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం కలుసుకొని లిఖిత పూర్వకంగా వినతిపత్రం ఇవ్వటం జరిగింది. సత్తుపల్లి సింగరేణి ప్రభావ సమస్యలు గురించి మరియు కిష్టారం గ్రామ ప్రజలు సమస్యలు మరియు కిష్టారం గ్రామం వద్ద గల సైలో బంకర్ వల్ల వచ్చే కాలుష్యం వల్ల గ్రామం లో మరణించిన వారి గురించి, గ్రామం లో వున్న ప్రజలు అనారోగ్య సమస్యలు గురించి, బాంబ్ బ్లాస్టింగ్ వల్ల కిష్టారం గ్రామం లో ఇల్లు ధ్వంసం ఐనటువంటి పరిస్థితులు గురించి పూర్తి స్థాయిలో ప్రస్తుత పరిస్థితులను సింగరేణి సీఎండీ బలరాం నాయక్ వివరించి, సింగరేణి బాధితులకు న్యాయం చెయ్యాలి అని తెలియజేశారు.

## మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే, హామీతోదీక్ష విరమణ..

**- నిమ్మరసం ఇచ్చి దీక్ష వీరవింప జేసిన డాక్టర్ మట్ట**

సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :



సత్తుపల్లిలోని జలగం వెంగళరావు కిష్టారం ఉపరితల గనుల నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గును రైలు ద్వారా రవాణా చేస్తున్న శైలో బంకర్ వల్ల దుమ్ము ధూళి సోకి వివిధ రకాల శ్వాస కోశ వ్యాధులు సోకి మృత్యువాత గురవుతున్నారని ఈ సమస్య పరిష్కరించాలని గత 34 రోజుల నుంచి అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీకి చెందినవారు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. పై కాలనీవాసులు ప్రధాన డిమాండు శైలో బంకర్ అన్న తొలగించండి లేదా మాకు వేరే చోటన్న ఇల్లు కట్టించి పునరావాసం కల్పించండి అనే నినాదంతో శైలు బంకర్ సమీపంలోని నిరాహార దీక్షలో చేపట్టారు. వీరి నిరాహార దీక్షను మరింత ఉధృతం కాకుండానే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందులు జోక్యం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగేలాగా చేస్తామని నిరాహార దీక్షలు విరమించండి అని వారు బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. కిష్టారం ప్రజలు సింగరేణి గురించిఎదుర్కొంటున్న సమస్యలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురామిరెడ్డి కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని ఫోన్ ద్వారా బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. కిష్టారం గ్రామానికి చెందిన అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ వాసులు గత 34 రోజుల నుంచి నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరం వద్దకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ జెవిఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు ఎం వి నరసింహారావులతో శనివారం వచ్చి జిల్లాకు చెందిన ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లా దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం చేస్తామని దీక్ష విరమించాలని బాధితులను కోరారు. మాకు పదవులు ముఖ్యం కాదని తాము ఎల్లప్పుడూ ప్రజల వెంటే ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చి బాధితులకు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింప చేశారు. వారి వెంట ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు, ఎంవి నరసింహారావు గ్రామ ప్రముఖులు ఉడతనేని అప్పారావు నరుకుల్లా అప్పారావు అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ వాసులు ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

## సత్తుపల్లి జైల్ సూపరిండెంట్గా కుటుంబరావు

సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :



సత్తుపల్లి సబ్ జైల్ సూపర్డెంట్గా కుటుంబరావును నియమిస్తూ వరంగల్ జైళ్ళ శాఖ డిఐజి ఎం సంపత్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన సూపర్డెంట్ సోమరాజు ప్రవీణ్ అండర్ ఖైదీ రమేష్ పరారైన ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఈయనతో మరో ఇద్దరు కానిస్టేబుల్ కూడా ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం జరిగింది. మధిర సబ్ జైలు సూపర్డెంట్ గా పనిచేస్తున్న కుటుంబరావును సత్తుపల్లి సబ్ జైల్ సూపర్డెంట్ గా నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన జైలు సూపర్డెంట్ కుటుంబరావు కల్లూరు ఎ సి పి అని శెట్టి రఘును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## అంగన్వాడి కేంద్రాలు సందర్శించిన సిడిపిఓ

**- పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోండి**

**- పిఓ కనకదుర్గ**

సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :



వేసవి ఎండలు ప్రారంభమై నందున అంగనవాడి కేంద్రాలకి వచ్చే చిన్న పిల్లలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాజెక్ట్ అధికారిని ఎన్ కనకదుర్గ టీచర్లకు సూచించారు. సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని శనివారం బుగ్గపాడు 1,4, గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రాలును పిఓ కనకదుర్గ సందర్శించి పై కేంద్రాల్లోని టీచర్లకు పలు సూచనలు చేశారు. స్టాక్ ,ప్రీస్కూల్ కార్యక్రమాలు పిల్లల బరువులు, ఎత్తులు చూసి ,ప్రీస్కూల్ కార్యక్ర మాలు సిలబస్ ప్రకారం చెప్పమని ప్రీస్కూల్ పిల్లలు .100 హాజరు అవ్వాలి అని , ఆరోగ్య లక్ష్మి భోజనం గర్భిణీలు బాలింతలకు సెంటర్ లో తినాలని , బాక్సలలో ఇళ్లకు పంపించరాదనిఅంగన్వాడీ టీచేర్స్ కి చూచించటం జరిగింది. ఎండలు ఎక్కువగా ఉన్నందున , ప్రీస్కూల్ పిల్లలు కి వాటర్ ఎక్కవ సారులు త్రా గించాలి అని , వంటి పూటబడులు శనివారం నుండి ప్రారంభంఅయినందున పిల్లల పట్ల అంగన్వాడీ టీఛర్స్, హెల్పర్స్స శ్రద్ధ చూపాలి అని కనకదుర్గ వివరించారు. పిల్లల రాకపోకలు యందు పిల్లలను తీసుకు వచ్చేటప్పుడు పంపించే టప్పుడు శ్రద్ద చూపించాలని పిల్లలను తప్పకుండా కుటుంబ సభ్యులు కి అప్ప చెప్పాలని( ఎందుకు అంటే కుటుంబ సభ్యులు ఇంట్టి దగ్గరలేకపోతే పిల్లలు ఎండకి యిబ్బంది పడి , చెరువులు దగ్గరకి వరల బావులు, ఇంకుడుగుంటలు దగ్గరకి పెద్ద పిల్లతో వెల్లె అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రతి టీచరు హెల్పర్రు లు పిల్లలను కుటుంబ సబ్యులకి చెప్పి అప్ప చెప్పాలని ) టీచర్లకు ఆమె సూచించారు. అంగన్వాడీస్కూల్స్ ఉదయం 8 గంటలనుం డి.12 30 వరకు నడిపించి 12.30 నుండి గృహ సందర్శన లు చేస్తూ ప్రీస్కూల్ పిల్లలను నమోదు చేసుకోవాలి అని ప్రతి కుటుంబం సందర్శించి కుటుంబ వివరాలు వ్రాసుకొని అంగన్వాడీ కేంద్రాలు లో జరిగే కార్యక్రమాలు గురించి కుటుంబ సభ్యులు తో,చెప్పాలని, అంగన్వాడీ టీచర్లకి పిఓ కనకదుర్గ వివరించటం జరిగింది.




## కత్తిపోట్లుకుగురైన కానిస్టేబుల్ను పరామర్శించిన డాక్టర్ మట్ట, తుమ్మల..

సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :



అంతర్రాష్ట్ర దొంగను పట్టుకుని క్రమంలో ఐడి పార్టీ కానిస్టేబుల్ నరేష్ ను దొంగ ఎదురు తిరిగి కత్తితో దాడి చేయడంతో తీవ్ర గాయాలయి ఖమ్మం హాస్పిటల్లో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న నరేష్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ సిఐటి కిరణ్ లు శనివారం పరామర్శించారు. ఈ అంతరాష్ట్ర దొంగను రాత్రి సమయంలోపట్టుకునే ప్రయత్నంలో భాగంగాఇటీవల సత్తుపల్లి సమీప మెట్ట ఆంజనేయస్వామి గుడి సమీపంలో రాగానే దొంగ ఎదురు తిరిగి కత్తితో కానిస్టేబుల్ నరేష్ ను దాడి చేయడంతో తీవ్ర గాయాలైన సంఘటన జరిగింది. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తుమ్మల యుగంధర్ సిఐ కిరణ్ తో కలిసి ఇంటికెళ్లి జరిగిన సంఘటన విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాణాలు సైతం తెగించి దొంగని పట్టుకోవడానికి వెళ్లి గాయాలు పాలైన కానిస్టేబుల్ నరేష్ ఈ సందర్భంగా వారు అభినందించారు. వారి వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తోట సుజలా రాణి చల్లగుల్ల నరసింహారావు పింగళిసామేలు గాదె చెన్నారావు కమల్ భాష ధూళిపాల రాంబాబు మురళి రెడ్డి తదితరులు ఉన్నారు.

## జగదాంబ తిరునాళ్లు ఉత్సవాల్లో...

**- అలరించినజబర్దస్త్ హాస్యాలు, విశ్వశాంతి విద్యార్థుల నృత్యాలు**

సత్తుపల్లి మార్చి 15 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం సరిహద్దు గ్రామమైన నాచారం జగదాంబ టెంపుల్ తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా ఈటీవీ జబర్దస్త్ టీం హాస్యవల్లరి, విశ్వశాంతి విద్యాలయం విద్యార్థుల కూచపూడి నృత్యాలు శుక్రవారం రాత్రి జరిగిన ఆధ్యాంతం అలరించాయి. ఈ కార్యక్రమాలు తిలకించడానికి ఆలయ పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కూడా జబర్దస్త్ కళాకారులతో కలసి తనలో ఉన్న కళను ప్రదర్శించారు. రెండు గంటల పాటు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కూచిపూడి నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విశ్వశాంతి విద్యార్థులు అద్వైత ,ఆరాధ్య, వేద్య ,దర్శిని, ప్రవళిక పాటు ఈటీవీ ఫేమస్ షో జబర్దస్త్ లో నటిస్తున్న కళాకారులు రాకెట్ రాఘవ ,నాగి, అశోక్ తదితరులకు జ్ఞాపికలు అందజేశారు. ఉత్సవ నిర్వాహకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేట్ కమాండెంట్ హైదరాబాద్ నరుకుల్లా త్రినాథ్ రావు ఐదు రోజులపాటు జరుగుతున్న ఈ ఉత్సవాలు విజయవంతానికి తన సేవలు అందించారు.

# యథేచ్ఛగా మట్టి దందా...!! అనుమతులంటే కష్టం..అంతా మా ఇష్టం..

**-మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు..?**
**-ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..**
**-అదుపు చేయడంలో అధికారుల వైఫల్యం**
**- ట్రాక్టర్ ట్రిప్పు రూ.800 నుంచి 1000 వసూల్**
**-కూసుమంచి మండలంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా**

*కూసుమంచి, మార్చి 15 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండలంలో పలు గ్రామాల్లో



మట్టి మాఫియా రాత్రి పగలు తేడా లేకుండా రెచ్చిపోతుంది. రెవిన్యూ అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న మట్టి మాఫియా దందా మూడు ట్రిప్పులు ఆరు టిప్పర్లు అన్నట్లు సాగుతుంది. ఇదంతా రెవెన్యూ అధికారుల అండదండలతోనే సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ మాఫియాను అరికట్టడంలో ప్రభుత్వానికి ఆదాయము సమకూర్చటంలో అటు మైనింగ్, ఇటు రెవెన్యూ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారనే విమర్శలు మండలంలో వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే కూసుమంచి మండలంలోని గురువాయి గూడెం గ్రామ శివారు చేరువు సమీపంలో రైతుల ల్యాండ్ డెవలప్మెంట్ పేరిట సుమారు 20 అడుగుల లోతు మట్టిని జేసీబీల సహాయంతో ట్రాక్టర్ ల ద్వారా కూసుమంచి గ్రామ శివారు ఖమ్మం



సూర్యాపేట జాతీయ రహదారి వెంబడి ఓ పెట్రోల్ బంకు నిర్మాణానికి లక్షలాది రూపాయలు విలువజేసే విలువైన మట్టిని ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ట్రాక్టర్ ల ద్వారా తరలిస్తూ కొన్ని గంటల్లోనే లక్షలు గడిస్తూ అక్రమ మట్టి దందాను కొనసాగిస్తూన్నారు. ఇది వారికి దినచర్యగా మారిపోయింది. ఆదివారం, పండుగ దినాలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజులను ఆదునుగా చేసుకొని రెచ్చిపోతున్నారు. అడ్డుకోవాల్సి న రెవెన్యూ శాఖ, మైనింగ్ అధికారులు మట్టి మాఫియాతో కుమ్మకై అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి..! రైతుల పేరుతో,ల్యాండ్ డెవలప్మెంట్ పేరుతో మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నా, పిరికడు మట్టి రోడ్డు ఎక్కాలన్నా రెవెన్యూ లేదా మైనింగ్ అధికారుల అనుమతి ఉండాలన్న విషయం రెవెన్యూ అధికారులకు తెలిసిందే. ట్రాక్టర్ ట్రిప్పు రూ రూ.800 నుండి రూ.1000 లు కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో సేకరించిన మట్టిని పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి వెంట వెలుస్తున్న వెంచర్లకు, వివిధ ప్రైవేట్ వ్యాపార భవన సముదాయాలకు తరలించి పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మట్టి మాఫియతో కుమ్మక్కు కావడంతోనే అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా మైనింగ్,



రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు జోక్యం చేసుకొని అక్రమ మట్టి దందాను అరికట్టి ప్రభుత్వానికి రాబడి తేవాలని ప్రజల కోరుతున్నారు. ఇదే విషయంపై తహసీల్దార్ కరుణ శ్రీ ని వివరణ కోరగా రెవెన్యూ వారు ఎవరి దగ్గర ముడుపులు తీసుకోవడం లేదని, సమాచారం వచ్చిన వెంటనే మట్టి తరలించే ప్రదేశానికి వెళ్ళామని సదరు అక్రమ మట్టి వ్యాపారులపై తమ సిబ్బందిని పంపించి చర్యలు తీసుకున్నామన్నారు. మండలంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పట్టా ల్యాండ్ అయిన, ప్రభుత్వ ల్యాండ్ అయిన సరే పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:* నేలకొండపల్లి గ్రామం లోని వాసవి భవన్ నందు శనివారం జరిగిన రాయపూడి వెంకట శ్రీనివాసరావు, విద్యారాణి దంపతుల కుమారుడి వివాహ మహోత్సవంకు హజరైన పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్రెడ్డి నూతన వధూవరులు రాయపూడి రోహినాధ్, భవానిలను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రాజేశ్వరపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన నామవరపు ఉదయ్ మృతిని పురస్కరించుకుని ఆయన మృతుడి కుటుంబ సభ్యులను కల్సి పరామర్శించారు. అంతకు ముందు మృతుడు నామవరపు ఉదయ్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



అంతేకాక చెరువుమాధారం గ్రామంకు చెందిన మండల బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి మెంబర్ వట్టికూటి లక్ష్మయ్య మాతృమూర్తి వట్టికూటి కోటమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సుకున్న పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్రెడ్డి వెళ్ళి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అంతకు ముందు మృతురాలు కోటమ్మ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, షేక్.హుస్సేన్, ఎండి వాజిద్, గొలుసు రవి, పాండురంగప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, లింగం యలమంద, దండా రంగయ్య, జటంగి వెంకటేశ్వర్లు, బోనగిరి కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*




గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని టియుసిఐ తెలంగాణ ప్రగతిశీల వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు ప్రభుత్వాని డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు టియుసిఐ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్‌లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్నా ఆంధోళన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను మండల తహసీల్దార్ బి.మాణిక్యరావుకు అందచేసారు. ఈ సందర్భంగా పగిడికత్తుల రామదాసు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులపెండింగ్ వేతనాలను వెంటనే మంజూర్ చేయాలని, మల్టీపర్పస్ విధానంను రద్దు చేయాలని, గ్రీన్‌ఛానల్ ద్వారా కార్మికుల వేతనాలను 1వ తేదీనే ఇవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకుడు ఆవుల అశోక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మామిడి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు చిర్రా ప్రవీణ్‌కుమార్, నాయకులు తోట సైదులు, జార్జి, ఎస్‌కే.అక్బర్, ఎస్‌కే.రహమతుల్లా, అమరావతి, ఉదయమ్మ, సాలమ్మ, విజయ, మార్దమ్మ, బాబు, గోపి, బలరాంప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపి నామా పుట్టినరోజు వేడుకలు



*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:* మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు పుట్టినరోజువేడుకలను మండల బి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్న ం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బర్త్‌డే కేక్‌ను ఉన్నం బ్రహ్మయ్య కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, షేక్.హుస్సేన్, ఎండి వాజిద్, గొలుసు రవి, పాండురంగప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, లింగం యలమంద, దండా రంగయ్య, జటంగి వెంకటేశ్వర్లు, బోనగిరి కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా శ్రీరాజగోపాలస్వామి కళ్యాణోత్సవం



*నేలకొండపల్లి, ప్రభాతవార్త:* శ్రీ రాజగోపాలస్వామి వార్షిక అధ్యనోత్సవ సహిత బ్రహోత్సవ ములలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం నందు శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ రాజగోపాలస్వామి తిరుకళ్యాణోత్సవంను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవం వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వహణ అధికారి కాముని శ్రీకాంత్, అర్చకులు ముడుంబ రామానుజాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణి



*కూసుమంచి, మార్చి 15 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య స్వంత ఖర్చులతో శనివారం పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పెంద్ర అంజయ్య గత పదేళ్ళుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి చేస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం పాఠశాల విద్యార్థులందరికి ప్లేట్లు వితరణ చేయగా ఉన్నతగా చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ జీళ్ళచెరువు పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. పాఠశాల కోసం కానీ, విద్యార్థుల కోసం ఏదైనా సహాయం కావాలని అడిగితే తక్షణమే స్పందించి సహాయం చేయడంలో పెంద్ర అంజయ్య ముందుంటారని అన్నారు. పెంద్ర అంజయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, జర్నలిస్ట్ కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు జి.మల్లయ్య, కె. చంద్రశేఖర్, ఎన్. నర్సింహారావు, కె. కృష్ణయ్య, వై పద్మజ, అరుణ, నిరజ, సుధారాణి, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న రాయల



*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:* నేలకొండపల్లి గ్రామం లోని వాసవి భవన్ నందు శనివారం జరిగిన రాయపూడి వెంకట శ్రీనివాసరావు, విద్యారాణి దంపుతుల కుమారుడి వివాహ మహోత్సవంకు హజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు నూతన వధూవరులు రాయపూడి రోహినాధ్, భవానిలను ఆశీర్వదించారు. నూతన వధూవరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షుడు మొక్క శేఖర్, రాష్ట్ర యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, దోసపాటి కల్పన, రేగూరి హనుమంతరావు, రేగూరి వాసవి, జెర్రిపోతుల సత్యనారాయణ, గుండా బ్రహ్మం, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైటింగ్ మారదాన్ పోటీలో సత్తా చాటిన సుజన

### పులిపాటికి అరుదైన అవకాశం ప్రశంసాపత్రం





*కార్పొరేషన్ ఖమ్మం మార్చి 15:*

కృషి పట్టుదలకు నిదర్శనం, మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేశారు, ఆమె ప్రతిభను గుర్తించినజిల్లా అధికారులు ప్రశంసించారు, కష్టించి పని చేసి శ్రమను ఆస్వాదించిన అధికార యంత్రాంగం అక్కున చేర్చుకున్నారు, జాతీయస్థాయి రైటింగ్ మారథాన్ విభాగంలో పులిపాటి సుజన మూడవ ర్యాంక్ సాధించింది, ఈ మేరకు జిల్లాస్థాయి పురుష ,మహిళ అధికారులు ఆమె ప్రాధాన్యతను గుర్తించారు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సుజనకు వేదికగా ఘనంగా సన్మానించి సత్కరించి ప్రశంస ధ్రువీకరణ పత్రాన్ని స్వయంగా జిల్లా రెవెన్యూ అధికారి ఏ పద్మజ అందజేశారు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి, గుడికందుల జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారి కే రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారిణి, ఎన్ మాధవి, జిల్లా బాలల హక్కుల వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్, వి భారతి జాతీయ విజేత సుజనను భుజం తట్టి ప్రోత్సహించారు, ఈ సందర్భంగా సుజన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలందరూ అన్ని రంగాల్లో పురుషుల కన్నా ముందుంటున్నారని ప్రస్తావించారు , ప్రభుత్వ అధికారులు యంత్రాంగం సైతం మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్ష వ్యక్తం చేశారు, తనను ఆదరించి సన్మానం ప్రశంసా పత్రం మేమేంటో బహుకరించిన జిల్లా అధికారులకు సుజన ప్రతి నమస్కారం కృతజ్ఞతలు తెలిపింది.

## మామిడి తోటలను సందర్శించిన ఉద్యానశాస్త్రసవేత్త డాక్టర్ జి. విజయ్‌కృష్ణ



*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలోని రైతులు వెంకటేశ్వరరెడ్డి, ఏసురెడ్డి, శ్రీనివాసరెడ్డి మామిడి తోటలను అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం ఉద్యానశాస్త్రవేత్త డాక్టర్ జి. విజయ్‌కృష్ణ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మామిడికాయ ఎదిగే దశలో అందించాల్సిన ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్య పద్ధతులు, ఈ దశలో ఆశించే చీడ పీడలైన నల్ల తామర పురుగు, తేనె మంచు పురుగు, పండు ఈగ ఉధృతి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులకు తగు సలహాలు, సూచనలు చేశారు. తల్లాడ మండలంలో మామిడి సాగును 2002 ఎకరాలలో సాగు చేస్తున్నారని, ముఖ్యంగా సాగులో ఉన్న బంగినపల్లి, దశేరి, హిమాయత్, తోతాపూరి, రసాలు తదితర రకాలను సాగులో ఉన్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి15:*



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి భద్రాద్రి రాములోరి లడ్డు ప్రసాదంను అందజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మణుగూరు లో యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేసికాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ.200 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఇంట్లో పుస్తకాల గదిని ఏర్పాటు చేసుకోవాలి

**-స్వేరోలు భయాన్ని నిర్మూలించాలి**

**-స్వేరోస్ ఫౌండర్ ప్రసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**





*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు తమ ఇంట్లో దేవుడి గదితో పాటు పుస్తకాల గదిని కూడా ఏర్పాటు చేసుకుని జ్ఞాన సంపాదన ద్వారా సమాజ అభివృద్ధికి, మార్పుకు శ్రీకారం చుట్టాలని స్వేరోస్ ఫౌండర్ ప్రసిడెంట్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. స్వేరోలంతా భయాన్ని నిర్మూలించాలని



ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి లోని బౌద్ధస్థూపం వద్ద స్వేరో ఆధ్వర్యంలో భీమ్ దీక్షా శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ దీక్షా శిభిరంకు ముఖ్యఅతిథిగా హజరైన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్షీరాం జయంతి నుండి అంబేద్కర్ జయంతి వరకు జరిగే స్వేరోల పవిత్రమాసంలో స్వేరోలు పాటించే భీమ్ దీక్షలో భాగంగా అందరి ఇంట్లో ఏర్పాటు చేసుకునే పుస్తకాల గదితో సంపాదించిన జ్ఞానం సాయంతో గురుత్వాకర్షణకు వ్యతిరేకంగా కాంతి వేగంతో ముందుకు సాగాలని ఆయన చెప్పారు. భీమ్ దీక్ష కేవలం నెల రోజులు మాత్రమే కాకుండా జీవితాంతం కొనసాగించాలని ఆయన చెప్పారు. సమాజంలో పేద వర్గాల పై జరుగుతున్న అణిచివేతను జ్ఞానంతోనే కాంతి వేగంతో పోటి పడి ఎదిరించాలని ఆయన చెప్పారు. స్వేరోలంతా ఏపని చేసినా ఆయా రంగంలో అందరికంటే గొప్పగా రాణించేలాగ కష్టపడాలని ఆయన అన్నారు. భీమ దీక్షలో భాగంగా కుటుంబ అంతా కలిసి వారానికి కనీసం మూడు రోజులైనా పుస్తక పఠనం చేయాలన్నారు. ఈ నెల రోజులు ఫోన్‌లకు దూరంగా ఉండి, పుస్తకాలకు దగ్గరగా ఉండాలన్నారు. ప్రపంచంలో గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు గెలీలియో, మేడం క్యూరీ, ఎలాన్ మస్క్, జుకర్‌బర్గ్, స్టీవ్ జాబ్స్ వంటి విజేతల గురించి చదివి వారి గురించి పిల్లలకు భోదించాలని ఆయన చెప్పారు. గొప్ప గొప్ప ప్రదేశాలను సందర్శించి, సంపద ఉన్నచోటికి మన పిల్లలను తీసుకు వెళ్ళడం వల్ల పిల్లలు భవిష్యత్‌లో ఉన్నతమైన వ్యక్తులుగా, బిజినెస్‌మెన్‌లుగా తయారయ్యే అవకాశం ఉందన్నారు. భీమ్ దీక్షలో భాగంగా అప్పులు చేసి పెళ్ళిళ్ళు చేయడం కాకుండా, డౌరీ వాపస్ కార్యక్రమం చేపట్టాలన్నారు. మద్యపానం, ధూమపానం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని ఆయన చెప్పారు. మహనీయులు చెప్పిన అధికారం, ఆత్మగౌరవంతో బతకాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం ముఖ్యమని ఆయన చెప్పారు. భీమ్ దీక్షలో భాగంగా పేద వ్యాపారులను కల్సి సత్కరించి ప్రోత్సహించాలని ఆయన చెప్పారు. స్వేరోలు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన చెప్పారు. ఇంగ్లీష్ భాష, కోడింగ్ భాషలు నేర్చుకోవాలని ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్ వచ్చిన తర్వాత ఉద్యోగాలు పొందే అవకాశం కూడా లేకుండా పోయిందని ఆయన చెప్పారు. షేర్ మార్కెట్‌లో క్రిప్టో కరెన్సీ గురించి కూడా తెలుసుకోవాలని ఆయన చెప్పారు. భీమ్ విద్యా నిధి క్రింద సంపాదించే సొమ్ములో కొంత భాగం పేదల కోసం పక్కకు పెట్టాలన్నారు. ముగింపు సభ రోజు ఆసొమ్ము అందించాలని ఆయన చెప్పారు. మనకు తెలియకుండా మనలో ఉండే భయాన్ని ఏప్రిల్ 13వ తేదీ భీమ్ దీక్ష ముగింపు రోజు తీసి వేయాలన్నారు. రాభోయే రోజులలో స్వేరోయిజాన్ని అన్ని ఖండాలకు విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభాసం, జ్ఞాన ఖడధారణ, పిల్లల కాళ్ళు కడగటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఒక గంట పాటు పుస్తక పఠనం చేసారు. స్వేరో ప్రతినిధి వీరయ్య సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వేరోస్ వైస్ చైర్మన్ మామిడాల ప్రవీణ్, ఊషన్న, సీనియర్ స్వేరోలు బల్గూరి దుర్గయ్య, బాలప్రసాద్, రమేష్, సదానందం, పుల్లయ్య, కిషన్, ప్రకాష్, లలిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన సిద్ధాంతాలను, హింస మార్గాన్ని వీడండి

**-జన జీవన స్రవంతిలో కలవాలి ..- 64 మంది మావోయిస్టులు సరెండర్...**

**-ప్రశాంతం గడిపేందుకు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తాం :జిల్లా ఎస్పీ,**

**-పోలీసులకు ప్రత్యేక అభినందనలు... -విలేకరుల సమావేశంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి**

*కొత్తగూడెం క్రైమ్ (ప్రభాతవార్త):*

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో ఉన్న వారంతా కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మల్టీ జోన్ 1 ఐ.జి.పి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హేమచంద్రాపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో 64 మంది మావోయిస్టులు సరెండర్ మేళాకు మల్టీ జోన్ 1 ఐ.జి.పి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్, సీఆర్పీఎఫ్ అధికారులురితేష్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్టీ జోన్ ఐ జి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఈరోజు పోలీసులకు సిఆర్పిఎఫ్ అధికారులకు ఓ మంచి రోజు అని అన్నారు. మావోయిస్టు పార్టీని,





సిద్ధాంతాలను వీడి చతిస్గఢ్ బీజాపూర్ జిల్లాకు చెందిన 64 మంది మావోయిస్టులు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎదుట సరెండర్ అయ్యారన్నారు. సరెండర్ అయిన వారిలో 48 మంది పురుషులు, 16 మంది మహిళలు..మొత్తం 64 మంది ఉన్నారు. జన జీవన స్రవంతిలో కలుస్తున్న వారికి జిల్లా పోలీసులకు సిఆర్పిఎఫ్ అధికారులు సంయుక్తంగా ప్రజలతో మమేకమై ప్రజలను ఒప్పించి ప్రభుత్వ విధానాలు చేరే విధంగా చేస్తామన్నారు. మావోయిస్టుల సరెండర్ కు కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ పోలీసులు సిఆర్పిఎఫ్ అధికారులకు అభినందనలు తెలిపారు. సరెండర్ అయిన మావోయిస్టులకు ప్రశాంత జీవనం గడపడానికి వ్యవసాయం ,ఉద్యోగం, ఉపాధి బిజినెస్ చేసుకోవడానికి చేయూతనిస్తామన్నారు.

కుటుంబ సభ్యులతో ప్రశాంతం గడిపేందుకు పోలీస్ శాఖ తరఫున కృషి చేస్తాం ..సహకారం అందిస్తాం అన్నారు. ఏసియం సభ్యులు..దేవా..ఊంగాలకు ప్రభుత్వం తరఫున 25 వేల నగదు రివార్డును ఐజి అందజేశారు.. ఇంకా వందమందికి పైగా అజ్ఞాతంలో ఉన్నారని, కాలం చెల్లిన సిద్ధాంతాలను, హింస మార్గాన్ని వీడి జన జీవన స్రవంతిలో కలవాలని అన్నారు. అజ్ఞాతంలో ఉన్న వారిని పోలీసుల తరఫున సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. సరెండర్ మావోయిస్టులకు ప్రభుత్వం తరఫున రావాల్సిన రివార్డులు . జీవితం ప్రశాంతంగా గడిపేందుకు తప్పకుండా సహకారం అందిస్తామని అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాలకు వెళ్లి,ప్రజలతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటాము.. మావోయిస్టు కుటుంబ సభ్యులు అజ్ఞాతంలో ఉన్నవారు లొంగిపోయేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.